పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా



## "పింఛన్" సొమ్ముకై ఎక్కక తప్పలేదు "మంచం"...!

### రోడ్డు లేక వృద్ధున్ని మోసుకెళ్లిన జాజుల బంధ గ్రామస్థులు

**కొయ్యూరు పెన్ పవర్ జూలై 18:**

మారుమూల గ్రామ గిరిజనులకు రోడ్డు కష్టాలు తప్పలేదు. పింఛన్ లబ్ధిదారులు తమ బ్యాంకు ఖాతాల్లో జమ కాబడిన మే, జూన్, నెలల పింఛన్ సొమ్ము తీసుకోవడానికి బ్యాంకుకు రావడానికి "దారి" లేక ఓ వృద్ధుడిని మంచం పై గ్రామస్తులు మోసుకొచ్చిన వింత సంఘటన. మండలంలోని మూలపేట పంచాయితీ జాజుల బంధ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామంలో గల నలుగురు పింఛన్దారుల్లో ఇద్దరికీ మే ,జూన్, నెలలకు సంబంధించిన సొమ్ము వారి బ్యాంకు ఖాతాల్లో జమ కాబడింది. అయితే గ్రామానికి రోడ్డు లేకపోవడంతో, వయోభారంతో ఉన్న వృద్ధులు బ్యాంకు కు నడిచి వెళ్లలేని పరిస్థితి ఉండటంతో గ్రామస్తులు మంచంపై మోసుకెళ్లారు. తమ గ్రామానికి రోడ్డు

4

### పనసలో పాఠశాల భవనం మంజూరు చేయకపోతే

## ఐటీడీఏలో నిరాహార దీక్ష చేస్తాం

### జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీఓ, ఎమ్మెల్యే దృష్టికి సమస్య తీసుకువెళ్లిన మంజూరు కాని పాఠశాల భవనం.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 18.**

తమ గ్రామంలో పాఠశాల భవనం మంజూరు చేయకపోతే పాడేరు ఐటీడీఏ ఎదుట నిరాహార దీక్ష చేపడతామని, అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉంటూ నూతిలో ఉన్న కప్పలా గ్రామస్తులు జీవనం కొనసాగిస్తున్నామని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకెళ్ళితే అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, పెదగూడ పంచాయతీ, పనస గ్రామంలో పాఠశాల భవనం లేదని గ్రామస్తులు అధికారులపై, ప్రజా ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ గ్రామానికి పాఠశాల భవనం మంజూరు కొరకు అనేక మార్లు జిల్లా కలెక్టర్,ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి, మండల విద్యాశాఖ అధికారి, శాసనసభ్యుల దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేకుండా పోయిందని, వారు పాఠశాల మంజూరుకి కనీస చొరవ చూపలేదన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 76 యేలు గడచిన పనస గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు భవనం మంజూరు కాలేదని, దీనితో గ్రామంలో 15 మంది విద్యార్థులతో పశువుల పాకా లాంటి షెడ్డు లో పాఠశాల నిర్వహించే పరిస్థితి నెలకొందని గ్రామస్థులు పూజారి గోవింద్, పూజారి సోమేశ్ కుమార్, కూడ అచ్చయ్య, కూడ దాసు తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ అనేక ప్రభుత్వాలు మారిన పనస గ్రామంలో పాఠశాల భవనం మంజూరు కాక, ఉన్న రేకు షెడ్డు రూపు రేఖలు మారక, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని ఇదీ తరువాయి 4లో..







### మత్స్య గెడ్డలో నీరులేక

## వెల వెల

### జోలపుట్టు ప్రధాన రిజర్వాయర్‌లో అడుగంటిన నీటిమట్టం..

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 18**

నిండు కుండను తలపించే జోలపుట్టు జలాశయం ఇప్పుడు నీరు లేక వెల వెల బోతున్నాయి. మత్స్య గెడ్డ ప్రవాహిత నీటిపై ఆధారపడి ఉన్న ఈ జలాశయం ప్రస్తుతం ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు నమోదు కావడం లేదు. ఆంధ్ర ఒడిస్సా రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మచ్ ఖండ్ జలవిద్యుత్ కేంద్రానికి నీరు అందించే తరువాయి 4లో..



## సింహాచలం దేవస్థానం గిరి ప్రదక్షిణ పురస్కరించు కొని ట్రాఫిక్ సూచనలు

### నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి

**విశాఖ సిటీ, పెన్ పవర్, జులై 18**

సింహాచలం దేవస్థానం గిరి ప్రదక్షిణ పురస్కరిం చుకొని విశాఖ నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్. ఆదేశాలతో జారీ చేయబడిన ట్రాఫిక్ ఆంక్షలు శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి సింహాచలం దేవస్థానం వారి గిరిప్రదక్షిణ జులై 20 తరువాయి 4లో..

### రోడ్లు నెట్, సౌకర్యం లేని

## అంగన్వాడీ సెంటర్లలో ప్రత్యేక సర్వే

### పౌష్టికాహారం సరఫరా పై ప్రత్యామ్నాయ ఏర్పాట్లు.

**కొయ్యూరు,పెన్ పవర్ జులై 18**

మండల పరిధిలో ఏత్తేన కొండలు, రోడ్లు లేని మారుమూల గ్రామాల అంగన్వాడీ కేంద్రాలలో జనాభా మరియు లబ్ధిదారుల వివరాలతో కూడిన వివరాలను సేకరించెందుకు ప్రత్యేక సర్వే నిర్వహిస్తున్నట్లు కొయ్యూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి విజయకుమారి తెలిపారు. ఈ మేరకు గురువారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం లో సూపరవైజర్స్, సచివాలయ మహిళా పోలీస్ సిబ్బందితో మారుమూల గ్రామాలు,రోడ్లులేని గ్రామాల్లో లబ్ధిదారులు, ఇతర వివరాలు పై ప్రత్యేక సర్వే నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు పి డి ఐసీడీఎస్ ఆదేశాల మేరకు ప్రతి ప్రాజెక్ట్ లో క్రిటికల్ గా ఉన్న అంగన్వాడీ కేంద్రాలుగా ఉన్న (రోడ్లు, నెట్ కనెక్టివిటీ లేని మారుమూల గ్రామాలతో సైతం ) కేంద్రాల్లో పనిచేసే కార్యకర్త తన పని



తాను గా చేసుకోలేక సహాయకులతో పని చేయించే సెంటర్ల లో ప్రతి కేంద్ర పరిధిలో ఉండే మారుమూల గ్రామాల జనాభా వివరాలు మరియు సెంటర్ల కు వచ్చే పిల్లలు, బాలింత, గర్భిణీ ల పూర్తి సమాచారాన్ని ఆయా పరిధిలో ఉన్న మహిళా పోలీస్, సంరక్షణ కార్యదర్శి తో సర్వే జరుపనున్నట్టు పి ఓ విజయకుమారి తెలిపారు. వీలైనంత త్వరగా ఈ సర్వే ను పూర్తి చేసి జిల్లా కలెక్టర్ తరువాయి 4లో..



## పాఠశాల భవనం ఏర్పాటు చెయ్యాలి

**కోడాపుట్టులో పాఠశాల భవనం ఏర్పాటు చెయ్యాలని విద్యార్థులు, తల్లిదండ్రుల నిరసన**

**కలెక్టర్ స్పందించాలని నినాదాలు -విద్య అభ్యాసనకు సామాజిక భవనమే దిక్కు**

**4 సంవత్సరాలుగా పాఠశాల భవనములేక కమ్యూనిటీ హాల్ లోనే పాఠశాల నిర్వహణ.**

**4 సంవత్సరాల క్రితం ఈదురుగాలులకు పాఠశాలపై కప్పు ఎగిరిపోయిన వైనం, పట్టించుకోని అధికారులు.**

**ప్రభుత్వం వెంటనే స్పందించాలి - విద్యార్థుల తల్లిదండ్రులు**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 18.**

ఆ గ్రామంలో43 మంది విద్యార్థులు ఉన్న పాఠశాల భవనం లేదు. సామాజిక భవనమే పాఠశాల నిర్వహణ ఆశ్రమముగా మారడంతో ఆ గ్రామస్తులు, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల భవనం ఏర్పాటు చెయ్యాలని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. పాఠశాల భవనంలేక నాలుగు సంవత్సరాలు సామాజిక భవనమే దిక్కు. చేసేది లేక ఉపాధ్యాయులు 1నుండి 5వ తరగతులు వరకు 43 మంది విద్యార్థులకు ఒకే తరువాయి 4లో..

## పక్కదారి పడుతున్న అంగన్వాడీ పౌష్టికాహారం...

### ఈ ఘటనకురాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ దృష్టికి..

### అంగన్వాడీ కేంద్రాలపై పర్యవేక్షణ లోపం

### చిన్నారులకు చేరాల్సిన పౌష్టికాహారం వ్యాపారులకు చేరుతోంది

### అల్లూరి జిల్లా బాలల హక్కుల పరిరక్షణ ఫోరమ్ సభ్యులు




**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జూలై 18**

చిన్నారులకు చేరాల్సిన పౌష్టికాహార సరుకులు అంగన్వాడీ కేంద్రాల నుంచి వ్యాపారులు వీటిని కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.అంగన్వాడీ కేంద్రాలపై పర్యవేక్షణ కొరవడటంతో చిన్నారులకు చేరాల్సిన పౌష్టికాహారం వ్యాపారులకు తరువాయి 4లో..

మూడవ పేజీ తరువాయి

# మత్స్య గెడ్డలో నీరులేక వెల వెల

జోలపుట్ ప్రధాన రిజర్వాయర్ పూర్తి స్థాయిలో 2750అడుగులకుగాను ఈ ఏడాది ఆశించిన స్థాయిలో భారీ వర్షాలు కురవక పోవటంతో ప్రస్తుత నీటి నిలువ 2707.70 అడుగులతో జోలపుట్టు ప్రధాన రిజర్వాయర్ దర్శనం మిస్తుంది. జోలపుట్టు రిజర్వాయర్ గత ఏడాది ఇదే రోజు నాటికి 2694.70 అడుగుల నీటి నిల్వ ఉండేదని ప్రాజెక్ట్ అధికారుల తెలిపారు. సరిహద్దు జోలపుట్ ఫీల్ వే డ్యామ్ లో పూర్తిగా నీటి నిల్వ లేక ఫీల్ వే డ్యామ్ అడుగంటి దర్శనమిస్తుంది. తీవ్ర వర్ష భావపరిస్థితుల నేపథ్యంలో ఆశించిన స్థాయిలో గిరిజన ప్రాంతంలో వర్షాలు కురవక పోవడంతో మత్స్య గెడ్డ నీరు లేక వెల వెల బోతుంది. ప్రతీ యేటా నీటితో జలకలాడే మత్స్య గెడ్డ ఈ ఏడాది నీరులేక అడుగంటి దర్శనమిస్తుంది. దిగువన నున్న దుడుమ జలాశయంలో ఒడిస్సా సరిహద్దు ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు వరద నీరు అధికంగా చేరుతున్నాయి. ఇదీ ప్రమాద భరితంగా ఉన్నట్లు గమనించిన ప్రాజెక్ట్ ఉద్యోగులు గేట్లు ఎత్తి దిగువనున్న బలిమేల రిజర్వాయర్ కు నీటిని విడుదల చేస్తున్నారు. దుడుమ రిజర్వాయర్ లో అధికంగా వరద నీరు చేరుతుండడంతో జోలపుట్టు ప్రధాన రిజర్వాయర్ గేట్లను ప్రస్తుతానికి మూసివేసినట్లు ప్రాజెక్ట్ విద్యుత్ ఉద్యోగులు పేర్కొంటున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల మచ్ ఖండ్ విద్యుత్ ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పాదనకు ఎటువంటి అంతరాయం ఉండదని ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు. ఏదేమైనా విద్యుత్ ఉత్పదనకు ఎటువంటి అంతరాయం లేకుండా ప్రాజెక్టు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# పాఠశాల భవనం ఏర్పాటు చెయ్యాలి







హాల్లో కూర్చోబెట్టి పాఠశాల నిర్వహిస్తున్నారనీ, 4 సంవత్సరాల క్రితం భారీ ఈదురుగాలులకు పాఠశాల భవనం పై కప్పు ఎగిరిపోయ్యాయని, ఇప్పటికీ దానిని పట్టించుకునే అధికారులు, నాయకులే కరువయ్యారని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తుల నిరసన ఆక్రందన వివరాలలో...అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, అత్యంత మారుమూల లక్ష్మీపురం పంచాయితి, కోడాపుట్టు గ్రామంలో మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థుల చదువుకై పాఠశాల భవనంలేక సామాజిక భవనంలోనే పాఠశాల నిర్వహించే దుస్థితి నెలకొందని పిల్లల తల్లిదండ్రులు గురువారం విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని, జిల్లా కలెక్టర్ స్పందించాలని.. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గ్రామస్థులతో కలసి పాత పాఠశాల దగ్గరకు వెళ్ళి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు బురిడీ మత్యరాజు, కొర్ర సోమ్రు, కొర్ర సిదేన్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బి. చిరంజీవి పాత్రికేయులకు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో 73 కుటుంబాలుగా 387 మంది జనాభా కలిగి ఉన్నామని, గ్రామంలో గల మండల పరిషత్ పాఠశాలలో 43 మంది విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. అయితే తమ పిల్లల చదువు కై పాఠశాల భవనం లేదని, గ్రామంలో నిర్మించిన సామాజిక భవనంలోనే ఉపాధ్యాయులు తరగతి గదులు నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల క్రితం గాలి బీభత్సానికి గ్రామంలో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనం పైకప్పు ఎగిరిపోయిందని, అప్పటినుండి ఈ కమ్యూనిటీ హాల్ లోనే పాఠశాల నిర్వహణ కొన సాగుతుందన్నారు. 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు 43 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ పాఠశాల భవనం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నూతన పాఠశాల భవనం మంజూరు చేయడమే కాకుండా పాఠశాల పాత భవనానికి మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. పాఠశాల భవనం కై గతంలో పలుమార్లు విద్యాశాఖ అధికారులకు ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసిన సమస్య పరిష్కారం కాలేదన్నారు. పాఠశాల భవనం లేకపోవడంతో గ్రామంలో గల సామాజిక భవనము ఇతర కార్యక్రమాలకు ఉపయోగించడం లేదని, ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి పాఠశాల భవనం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ కొర్ర త్రినాథ్ కు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు భూషణ్ కు వివరణ కోరగా గత ప్రభుత్వ హాయంలో నాడు నేడు కింద పెట్టినప్పటికీ పాఠశాల భవనం మంజూరు కాలేదని, పాత పాఠశాల భవనానికి మరమ్మత్తుల కొరకు ఎన్నికలకు ఆరు నెలల ముందర ఐదు లక్షల రూపాయలు నిధులు విద్యాశాఖ అధికారులు కేటాయించినప్పటికీ సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా అవి అమలు కాలేదు అన్నారు. ఈ ప్రభుత్వములో నైనా కోడాపుట్టు గ్రామంలో నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని పంచాయతీ సర్పంచ్ కొర్ర త్రినాథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పనసలో పాఠశాల భవనం మంజూరు చేయకపోతే

# ఐటీడీఏలో నిరాహార దీక్ష చేస్తాం



బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎండ, వాన, చలికి విద్యార్థులకు పశువుల పాక వంటి షెడ్డే శరణ్యంగా మారిందన్నారు. ఏ సమయంలో కూలిపోతాయో తెలియని పరిస్థితిలో పాక ఉందన్నారు. గతంలో అనేక మార్లు జిల్లా కలెక్టర్, ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి, విద్యాశాఖాది కారి, మండల అభివృద్ధి అధికారి, స్థానిక శాసనసభ్యుల వద్ద వెళ్లి పాఠశాల భవనం ఏర్పాటు చేయండి అని మొరపెట్టుకొని వినతి పత్రాలు ఇచ్చిన దాఖలలు ఉన్నాయని, అయినప్పటికీ వారి నుండి ఎటు వంటి స్పందన లేక పోవటం చాలా విచారకరమన్నారు. ఈ నూతన ప్రభుత్వంలోనైనా స్పందించి పాఠశాల భవనం మంజూరు చేయాలని, లేకుంటే గ్రామస్తులతో కలిసి మండల విద్యాశాఖ కార్యాలయంలో ఆందోళన చేయడమే కాకుండా, పాడేరు ఐటీడీఏ ఎదుట నిరాహార దీక్ష చేపడతామని వారు పేర్కొన్నారు. ఈ విషయమై మండల విద్యాశాఖ పెదగూడ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ మండి అనిల్ కుమార్ కు వివరణ కోరగా పనసలో భవనంలేని పాఠశాలగా విద్యాశాఖ అధికారులకు నివేదిక సమర్పించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శెట్టి అప్పన్న, పూజారి మత్యరాజు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింహాచలం దేవస్థానం గిరి ప్రదక్షిణ పురస్కరించు కొని ట్రాఫిక్ సూచనలు




ఉదయం 5 గంటలకు తొలిపా వంచ నుండి ప్రారంభమై అడవివరం, హనుమంతువా క, జోడుగుళ్లపాలెం, అప్పుఘర్, వెంకోజి పాలెం, హెచ్బి కాలనీ, సీతమ్మధార, బాలయ్య శాస్త్రి లేఔట్, పోర్ట్ స్టేడియం వెనుకవైపు, నరసింహనగర్,డి. ఎల్. బి క్వార్టర్స్యార్టర్స్, సి.ఐ.ఎస్.ఎఫ్ బ్యారెక్స్, ఎన్జీవో కాలనీ, మురళి నగర్, మాధ వధార, మారియర్ హోటల్,ఎన్. ఎస్టి. ఎల్ గేట్, ఎన్.ఏ.డి. ఫ్లైఓవర్, సుసర్ల కాలనీ, బాజీ జంక్షన్, సప్తగిరి జంక్షన్, గోపాల పట్నం బంకు జంక్షన్, కుమారి కళ్యాణ మండ పం, ప్రహ్లాదపురం, పాత గోశాల, సింహాచలం బస్టాండ్ మీదుగా తొలిపావంచ చేరి ముగియ నుంది. మొత్తం సుమారు 32 కిలోమీటర్లు.పై ప్రాంతము లను రద్దీగా భక్తులు మరియు వాహనములతో ఉండు కారణంగా ప్రజలు 20 వ తేదీ ఉదయం నుండి 21 వ తేదీ మద్యాహ్నం వరకు ప్రత్య మ్నాయ మార్గాల్లో ప్రయాణించ వలెను. 20వ తేదీ ఉదయం నుండి అడవివరం, పాత గోశాల జంక్షన్ మధ్య ఎటువంటి వాహన ము లను అనుమతించబడవు ప్రత్యమ్నయం గా వేపగుంట, పెందుర్తి, అక్కిరెడ్డిపాలెం, దువ్వపా లెం జంక్షన్ మీదుగా ప్రయాణించవలె ను.అడవివరం నుండి గిరిప్రదక్షిణ నిమిత్తం తొలిపావంచా వచ్చు భక్తులు వారి వాహనము లను అడవివరం జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన పార్కింగ్ నందు నిలుపుకొని కాలినడకన రావి చెట్టు జంక్షన్ నుంచి గాంధీనగర్, కోనేరు మీదుగా కలశం జంక్షన్ చేరుకోవలెను.గిరి ప్రదక్షిణ నిమిత్తం వేపగుంట, సింహపురి కాలనీ నుంచి వచ్చు భక్తులు పాత గోశాల వద్ద ఏర్పాటుచేసిన పార్కింగ్ ప్రదేశంలో వాహనము లను నిలుపుకొని కాలినడకన తొలి పావంచ వరకు చేరుకొనవలెను.గోపాలపట్నం పెట్రోల్ బంక్ జంక్షన్ నుండి పాత గోసాల వరకు ఎటువంటి వాహనాలు అనుమతించబడవు. అనకాపల్లి నుంచి శ్రీకాకుళం, విజయనగరం వైపు వెళ్ళు వాహనదారులు విశాఖపట్నం సిటీ గుండా పంపబడవు. వారు ప్రత్యామ్నాయంగా లంకెలపాలెం, సబ్బవరం, పెందుర్తి, ఆనందపురం గుండా ప్రయాణించవలెను. అదేవిధంగా శ్రీకాకుళం, విజయనగరం వైపు నుండి అనకాపల్లి వైపు వచ్చు వాహనదారులు నగరంలోకి రాకుండా ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం మీదుగా అనకాపల్లి చేరుకొనవలెను. శ్రీకాకుళం, విజయనగరం వైపు నుండి విశాఖపట్నం సిటీ వైపు వచ్చు వాహనదారులు ఆదర్శనగర్ వరకు వెళ్ళవచ్చును మరియు రావచ్చును.గిరిప్రదక్షిణ భక్తుల రద్దీ దృష్ట్యా పేద వాల్తేర్, కురుపామ్ జంక్షన్ నుండి బీచ్ రోడ్ లో ఎటువంటి వాహనములు అనుమతించబడవు. పెదవాల్తేరు, కురుపామ్ టవర్స్ జంక్షన్ నుంచి వెళ్ళు వాహనదారులు అనుమతించబడరు, అదేవిధంగా విశాలాక్షి నగర్ బీచ్ రోడ్ నుండి కురుపామ్ వైపు వాహనదారులు అనుమతించ బడరు , పై ఇరువురు జాతీయ రహదారి గుండా ప్రయాణించి గమ్యస్థానం చేరుకొనవలెను. హనుమంతువాక మరియు వెంకోజి పాలెం వద్ద భక్తులు రహదారి దాటుట వలన వాహనదారు లకు కొద్దిపాటి అసౌకర్యం జరిగినప్పటికీ జాతీ య రహదారి గుండా మాత్రమే ప్రయాణించి గమ్యస్థానం చేరుకొనవలెను.జోడిగుల్లుపాలెం నుంచి హనుమంతవాక వైపు, హనుమంతవాక నుండి జోడిగుల్లుపాలెం ఎటువంటి వాహనము లు అనుమతించబడవు. ఆయా పరిసర ప్రాంతవాసులు విశాలాక్షి నగర్ రోడ్దు గుండా ప్రయాణించి ఎ.స్బి.ఐ. జంక్షన్ వద్ద జాతీయ రహదారి చేరుకొనవలెను.సీతమ్మధార అల్లూరి సీతారామరాజు స్టాట్యూ నుంచి వెంకోజి పాలెం జంక్షన్ వైపు ఎటువంటి వాహనాలు అనుమతించబడవు.ఆరిలోవ హెల్త్ సిటీ కీ వెళ్లవలసిన వారు ఆదర్శనగర్ ఓల్డ్ డైరీ ఫార్మ్ వద్ద నుండి ఆరిలోవ మీదుగా చేరుకొనవలెను. అడవివరం జంక్షన్ నుండి హనుమంతువాక జాతీయ రహదరి కి వచ్చు వాహనములు అనుమతించబడవు.వెంకోజిపాలెం నుండి అపుఘర్ వైపు వేళ్ళు భక్తులు రద్దీ దృష్ట్యా వాహనములు అనుమతించబడవు.అనకాపల్లి, రాజమండ్రి, విజయవాడ, హైదరాబాద్ వెళ్ళవ లసిన అన్ని ప్రైవేటు వాహనములు, ట్రావెల్ బస్సులు ఆనందపురం వద్ద మళ్ళించబడును. కావున తగు చర్యలు తీసుకోవలెను. విశాఖపట్నం రైల్వే స్టేషన్, ఎయిర్పోర్ట్, బస్ స్టేషన్, గాజువాక వైపు వెళ్ళు అన్ని వాహనము లు ఆనందపురం నుండి పెందుర్తి మీదుగా చేరుకొనవలెను.విశాఖపట్నం నగర ప్రజలకు ముఖ్యంగా తగరపువలస, భీమిలి నుండి ఎన్.ఏ.డి.జంక్షన్, గోపాలపట్నం మధ్య ఉన్న వాహనదారులు 20వ తేదీ నాడు వారి, వారి పనులను మధ్యాహ్నం ఒంటిగంటలోగా ముగించుకొని ఇళ్లకు చేరుకున్నట్లయితే, ఎటువంటి అసౌకర్యం జరగదు. అంతేకాక ఉత్తరాంధ్రలో విశిష్ట దైవం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవుని గిరిప్రదక్షిణకు వచ్చు లక్షలాదిమంది భక్తులకు ఎటువంటి ఆటంకము లేకుండా సహకరించిన వారవుతా రు.విజయనగరం నుండి నీలకుండీ .లు మీదుగా వచ్చే భక్తులు అడవివరం జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలం లో ద్విచక్ర వాహనదారులు, త్రిచక్ర వాహనదారులు, చతుస్ చక్ర వాహనదారులు,వారియొక్క వాహనాలను పార్క్ చేసుకోవలెను, ఎన్.ఏ.డి మరియు పెందుర్తి నుంచివచ్చినటువంటిద్విచక్ర వాహనదారులు, త్రిచక్ర వాహనదారులు, చక్ర వాహనదారులు, చతుస్ చక్ర వాహనదారులు, వేపగుంట మీదుగా సింహపురి కాలనీ చేరుకొని అక్కడ ఏర్పాటుచేసిన పార్కింగ్ స్థలంలో మరియు ఓల్డ్ గోపాల్ పట్నం ఉన్నటువంటి సాయి నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన పార్కింగ్ స్థలంలో వారి వారి వాహనాలను పార్కింగ్ చేసుకొని విశాఖ నగర్ ప్రజలు నగర్ ట్రాఫిక్ పోలీసుల సూచనలు పాటించి సహకరించమని అభ్యర్థన.

# రోడ్లు నెట్, సౌకర్యం లేని అంగన్వాడీ సెంటర్లలో ప్రత్యేక సర్వే

మరియు పి డి ఐసీడీఎస్ లకు నివేదించునున్నట్టు పి ఓ విజయకుమారి తెలిపారు. ప్రతి లబ్ధిదారునికి, అంగన్వాడీ పిల్లలకు ప్రభుత్వం అందించే ఏ పోషణ, సరుకులు, ఇతర రాయితీలు అందలేదనే పిర్యాదు రాకూడదనేదే ప్రభుత్వం ఉద్దేశ్యం అని ఆమె అన్నారు. ఈ సమావేశం లో సూపరవైజర్స్ సునీతా, బాలమణి, కొండమ్మ, కనక మహాలక్ష్మి తో పాటు మారుమూల సచివాలయ పరిధిలో పనిచేసే మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# పక్కదారి పడుతున్న అంగన్వాడీ పౌష్టికాహారం...

చేరుతోందని అల్లూరి జిల్లా బాలల హక్కుల పరిరక్షణ ఫోరమ్ సభ్యులు పేర్కొన్నారు.అంగన్వాడి కేంద్రాలకు వచ్చే సరుకులు బయటకు అమ్మిన,కార్యకర్తలు సరిగ్గా పనిచేయకపోయినా కఠిన చర్యలు తీసుకుంటామని అల్లూరి జిల్లా కలెక్టర్ ఒకవైపు ప్రకటించిన అంగన్వాడీ కేంద్రాలలో పంచే పౌష్టికాహారం పక్కదారి పడుతోంది.అల్లూరి సీతారామరాజు జిల్లా,గూడెం కొత్త వీధి మండలం,దారకొండ పంచాయితీ కమ్మరి తోట గ్రామంలో మంగళవారం రాత్రి సమయంలో అక్రమంగా తరలిస్తున్న అంగన్వాడీ కేంద్రాల సరుకులను గ్రామస్థులు అడ్డుకున్నారు. దారకొండకు చెందిన వ్యాపారికి గుడ్లు,పాలు తరలిస్తున్నారని గ్రామస్థులు గుర్తించి నిలదీశారు.ఈ ఘటనకు సంబంధించి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియమించిన ప్రాథమిక విచారణ కమిటీ పూర్తిస్థాయిలో లబ్ధిదారులు,గ్రామస్తులతో విచారణ చేయాలని కోరుతూ బాల బాలికలకు, బాలింతలు,గర్భవతులకు పుష్టికరమైన ఆహారము (సంపూర్ణ ఆహారము)అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మెరుగైన పోషకార అందేలా అంగన్వాడి కార్యకర్తలు నెలవారి సరుకులు లబ్ధిదారులకు సక్రమంగా అందిస్తున్నారా లేదా అనేది ఐసీడీఎస్ అధికారి, సూపర్వైజర్లు పర్యవేక్షించాలని,బాధ్యతను మరిచి అడ్డుదారిన అక్రమంగా అమ్మకాలకు పాల్పడినటువంటి అంగన్వాడీ టీచర్ పైనా విచారణ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటన పునరుద్దం కాకుండా లబ్ధిదారులకు సక్రమంగా అందేలా జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి పర్యవేక్షించాలని బాలల హక్కుల పరిరక్షణ ఫోరమ్ జిల్లా కో కన్వీనర్(అల్లూరి జిల్లా) కె.బిలాస్కర్,అల్లూరి రూరల్ కన్వీనర్ ఆర్. విద్యాసాగర్, జీకే వీధి మండల కన్వీనర్ యం.సోమేష్ కుమార్,చింతపల్లి మండలం మహిళ కన్వీనర్ కె. వెంకయ్యమ్మ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

# జిల్లా పరిషత్ హై స్కూల్‌ను పరిశీలించిన నోడల్ అధికారి..







**కురుపాం. పెన్ పవర్ జూలై17**

స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ను కురుపాం మండల నోడల్ అధికారి అయినా మన్యం జిల్లా పంచాయతీ అధికారి పీ .సత్యనారాయణ సందర్శించారు.. పారిశుద్ధ్య పరిశుభ్రత పక్షోత్సవాలు కార్యక్రమం లో భాగంగా పిల్లలు హ్యాండ్ వాష్ ఎలా చేస్తున్నారు అని తెలుసుకొని పరిశుభ్రత కోసం పలు సూచన చేసి ఎండిఎం మెనూని పరిశీలించి అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు పైన మరియు ఇతర విషయాలపై పలు సూచనలు చేశారు, ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి తో పాటు,ఎం ఈ ఓ,ఎంపిడిఓ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు టి శంకర్ రావు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం

## - మండల న్యాయ సేవ సమితి

**కురుపాం, పెన్ పవర్ జూలై 18**

హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాలు ప్రమాదం అని మరియు శిక్షర్హనేరం అని అవగాహన కల్పిస్తూ మండల న్యాయ సేవ సమితి ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అధారిటీ, అమరావతి వారి ఆదేశాల మేరకు 'వన్ కె వాక్' ర్యాలీ కురుపాం కోర్టు నుండి కురుపాం పోలీస్ స్టేషన్ వరకు జరిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది బాటం చంద్రమౌళి, మరియు లోక్ అదాలత్ సభ్యులు వెంకటరావు మరియు ఎన్ జి ఓ గౌష్, పారాలీగల్ వాలంటీర్లు అంద వరప్ష కోటేశ్వరరావు మొదలగువారు,ఎం.ఎ.ల్.స్.సి సిబ్బంది పాలకొల్లు శ్రీనివాస రావు కోర్టు సిబ్బంది. కె మంగరాజు, అఖిల్, కురుపాం ఏ ఎస్ఐ రమణ మరియు పోలీసు సిబ్బంది మరియు గవర్నమెంట జూని యర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కనుల పండుగగా శ్రీ శ్రీ శ్రీ జగన్నాధ స్వామి తిరుగు రథయాత్ర మహోత్సవం

### దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ జోరు వానలో పాల్గొన్న అశేష జనవాహిని





**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 18**

విశాఖ నగ రంలో టర్నర్ చౌల్ట్రీ వద్ద గురువారం తిరుగు రథయాత్ర మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని, స్వామి వారిని దర్శించుకున్నారు. రథ పై ఆసీనులైన జగన్నా ధ,బలభద్ర, సుభద్రలను కనులారా దర్శించుకు ని, రథంను కాసేపు లాగారు.స్వామి వారి దయ తో ప్రజలందరూ సుఖ సంతోషాల తో ఉండాలని వంశీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.ఓ, ఆలయ కమిటీ, కూట మి నాయకులు పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న ఈశ్వర్

### సన్మానించి రివార్డ్ అందజేసిన ఆరిలోవ పోలీస్ స్టేషన్ సిఐ గోవిందరావు



**విశాఖ తూర్పు పెన్ పవర్ జూలై 18**

ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలోఈశ్వర్ అనే వ్యక్తి పోలీస్ స్టేషన్ కి సమీపంలోని ఏటీఎంలో ఐదు వేల రూపాయలు గుర్తుతెలియని వ్యక్తులు డబ్బులు డ్రా చేసి డబ్బులు వదిలేసి వెళ్ళిపోయారు. అదే సమయంలో ఈశ్వరు అనే వ్యక్తి ఏటీఎంలో 5000 రూపాయలు ఉండడం గమనించి నగదుతొ పోలీస్ స్టేషన్కు వచ్చి జరిగిన విషయాన్ని పోలీసులకు తెలియజేసి నగదును పోలీసులుకు అందజేశాడు. దీంతో పోలీసులు ఈశ్వర్ ను అభినందించి శాలువ కప్పి రివార్డు రూపంలో కొంత నగదు అతనికి ఇచ్చిఅభినందించారు. కార్యక్రమంలో సీ ఐ జి.గోవిందరావు.ఎ సి ఐ నరసింహ మూర్తి,సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



**విశాఖ తూర్పు పెన్ పవర్ జూలై 18**

తూర్పు నియోజకవర్గం తోటగరువు మండల ప్రాథమిక పాఠశాలలొ సుమారు 200 విద్యార్థులకు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు. స్వంత నిధులతో నోటు పుస్తకాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గతంలో ఈ స్కూల్ విదర్థులకు విద్య కానుక కిట్లు పంపిణి కార్యక్రమం లో విద్యార్థుల తల్లిదండ్రులు నోటుబుక్స్ పంపిణి చేయటం లేదనీయు పేదరికం కారణంగా కొనుక్కునే స్తోమత లేదనీయు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రావడంతో స్పందించి విద్యార్థులకు నోట్ బుక్స్ లక్ష్మివారం పంపిణీచేసారు. కార్యక్రమంలో 10వవార్డు కార్పొరేటర్, మద్దిల రామలక్ష్మి, రాజశేఖర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు.గాడు అప్పలనాయుడు,గాడి సత్యం, ఒమ్మి పోలరావు, ప్రధానోపాధ్యాయులు, విశ్వనాదం.కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈతల బంధ గ్రామంలో మంచినీటి పథకం పనులు ప్రారంభం



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జూలై18**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయితీ ఈతల బంధ గ్రామంలో మంచినీటి పథకానికి సంబంధించి పనులను గ్రామస్తులు ప్రారంభించారు. గ్రామస్తులు మంచినీటి ట్యాంకు నిర్మాణం కొరకు మట్టి పని భూమి చదును నిర్వహించారు. ఈ పనులను స్థానిక సర్పంచ్ భర్త వైసిపి నాయకులు వనపల రాజేష్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# అడల్ట్ బి.సి.జి.వాక్సిన్ పై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

**విశాఖ సిటీ పెన్ పవర్ జూలై 18**

డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చిన వాల్తేర్, దుర్గా బజార్, తోట గరువు, కొబ్బరితోట పట్టణ ఆరోగ్య కేంద్రముల ను సందర్శించి అక్కడ జరుగుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను, అడల్ట్ బి.సి. జి.వాక్సిన్, సెషన్ ప్లానింగ్, లబ్దిదారుల జాబితా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేసారు. అదేవిదంగా ఎనిమియా మీద ఏ.ఎన్.ఎం. ఆశా కార్యకర్తలు, సూపర్ వైజర్స్ను లబ్దిదా రులను గుర్తించి ప్రతీ గర్భిణీ స్త్రీకు ఐరన్ మాత్రలు అందచేయాలని తెలియచేసారు తదుపరి , ఏ.ఎన్.ఎం.ఆశా కార్యకర్తల.కు, వైద్యాదికారుల కు సాదారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సి–సెక్షన్ ప్రసవాలు నివారించాలని ఆరోగ్య సిబ్బంది అందరు సమయపాలన పాటించాలని ముఖ్యంగా స్టాప్ డయేరియా ప్రోగ్రాం మీద ప్రజ లందరకు అవగాహన కార్యక్ర మాలు చేపట్టాల ని ఈ వర్షాకాలం లో కీటక జనిత వ్యాధులు రాకుండా చూసుకోవాలని తెలియచేసారు. తదుపరి గౌరీ స్ట్రీట్ సచివాలయం,యాతపేట సచివాలయం, కొబ్బరితోట పట్టణ ఆరోగ్య



కేంద్రం లో సీజనల్ వ్యాధులకు సంబందించి ప్రత్యేక అవగాహన కలుగ చేసారు. అడల్ట్ బి.సి.జి.వాక్సిన్ అర్హులైన వారందరికి 100% అందచేయాలని తెలియచేసారు. మిగతా ప్రోగ్రాం అధికారులందరికీ కూడా క్షేత్రస్థాయి లో సందర్శించి అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్ర మాలతో పాటు అడల్ట్ బి.సి.జి.వాక్సిన్ పై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలనితెలియచేశారు. తదుపరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాల యంలో గిరి ప్రదిక్షణ నిమిత్తం పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాదికారుల తో



మరియు ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం తో సమీక్షా సమా వేశం నిర్వహించి భక్తులకు హెల్త్ కాంప్స్ ఏర్పా టు చేయడం జరిగిందని, అవసరమైన భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరా రు. ఈ సమావేశం లో ప్రోగ్రాం అధికారులు, డా.ఎస్.జీవన రాణి, డిఐఓ, డా.రమారెడ్డి, డా.బి.ఉమావతి, డా.బి.నాగేశ్వర రావు, డెమో, పట్టణ/ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు, ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం, మరియు నాగభూషణం ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

### మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో..

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ర్యాలీ






**అనకాపల్లి, పెన్ పవర్, జులై 18**

మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా నియ మాలు పాటించాలని సంబంధిత అధికారులు ర్యాలీ నిర్వహించారు. భద్రత కోసం హెల్మెట్ ధరించండి, అది మీ ప్రాణాలను రక్షిస్తుందని స్లొగన్స్ ఇచ్చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. అనకాపల్లి పట్టణంలో రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, అనకాపల్లి 10వ అదనపు జిల్లా జడ్జి ఎన్.శ్రీవిద్య, 12వ ఎం.ఎంకోర్టు మెజిస్ట్రేట్ శ్రీమతి బి.వి.విజయలక్ష్మి , 11వ ఏ.ఎం.ఎం కోర్టు మెజిస్ట్రేట్ ఏ.రమేష్ వారి ఆధ్వర్యంలో హెల్మెట్, డ్రంకెన్ డ్రైవ్ మరియు ట్రిపుల్ రైడింగ్ చేస్తూ యువత ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనకాపల్లి కోర్టు నుండి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు తిరిగి కోర్ట్ వరకు ప్లకార్డులతో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోర్టుకు సమర్పించిన యాక్సిడెంట్ డేటా ఆధారంగా ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలలో చనిపోయారని, వీరందరూ కేవలం హెల్మెట్ ధరించక పోవడం వలనే ఇంతమంది పౌరులు చనిపో యారని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రజలు ప్రమాదల తీవ్రత గుర్తించి ముఖ్యంగా యువత, విద్యార్దులు ద్విచక్ర వాహనంపై వెళుతున్నప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించి, సురక్షితంగా ఇంటికి చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు, టౌన్ ఎస్పై రమణ అనకాపల్లి టౌన్ మరియు ట్రాఫిక్ పోలీసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో గ్యాస్ ఈ కేవైసీ కోసం ఉదయం నుండే క్యూ లైన్‌లో..



**స్టాప్ రిపోర్టర్ పాడేరు/ చింతపల్లి/ గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై18**

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి జిసిసి కార్యాలయం వద్ద గ్యాస్ కార్యాలయంలో గ్యాస్ ఈ కేవైసీ కొరకు గ్యాస్ లబ్ధిదారులు ఉదయం నుండే క్యూ లైన్ లో నుంచొని ఎదురుచూస్తున్నారు. కార్యాలయం తెరిసే సమయానికన్న ముందే వచ్చి లబ్ధిదారులు క్యూలో నించొని ఉంటున్నారు. ప్రభుత్వం గ్యాస్ లబ్ధిదారులు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించడంతో ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీల్లో సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఫ్రీ వస్తాయి అని లబ్ధిదారులు ఆశగా ఈకేవైసీ చేయించుకుంటున్నారు. గ్యాస్ ఈ కేవైసీకి తుది గడువు అయిపోతుందోమో అన్నా భయంతో దూర ప్రాంతాల నుండి ప్రజలు ఉదయకాలనే వచ్చి గ్యాస్ కార్యాలయంలో వేచి చూస్తున్నారు. గ్యాస్ ఈ కేవైసీ పంచాయతీ కేంద్రాల్లో, సచివాలయాల్లో కూడా చేయాలని, దీనివల్ల రద్దీ తగ్గి లబ్ధిదారులందరూ ఈ కేవైసీ చేయించుకోవటానికి అవకాశం ఉంటుందని గ్యాస్ వినియోగదారులు కోరుతున్నారు.

# యోదేచ్ఛగా ప్రభుత్వ భూములను కొట్టేశారు

### వై.సీ.పీ నేతలు, ఇష్టారాజ్యంగా అటు ఉత్తరాంధ్ర ఇటు విశాఖను దారుణంగా దోచుకున్నారు



**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 18**

వై.సి.పి పాల నంతా కుంభ కోణాలమయమే అని జిల్లా తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు గురువారం జిల్లా టి.డి.పికార్యాలయం లో జరిగిన విలేఖరుల సమావేశంలో గండి బాబ్జి మాట్లాడుతూ వై.కా.పా ప్రభుత్వంలో యోదేచ్ఛ గా ప్రభుత్వ భూములను కొట్టేశారు.వై.కా.పా ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా లక్ష డెబ్బై ఐదు వేల ఎకరాలు ప్రభుత్వ భూమిని దోచుకు న్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు,సుమారు గా దీనివల్ల ప్రభుత్వ లెక్కలోనే ముప్పైఐదు వేల ఐదు వందల కోట్ల రూపాయలపైగా ఉం టుందని అంచనా అని తెలిపారు, విశాఖలో కూడా పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేశారని ఇళ్ల పట్టాల పేరు మీద పదివేల కోట్ల భూకుంభకోణం జరిగిందని దు య్యబట్టారు అధికారులను బెదిరించి భూముల బలవంతంగా బదలాయింపులు చేసుకున్నారు, వైకాపా నేతలు సామంత రాజుల మాదిరిగా విశాఖను పంచుకుని దోచుకున్నారు అని అన్నా రు ప్రభుత్వ భూములు మాత్రమే కాదు రామా నాయుడు స్టూడియో దసపల్లా భూములు,సి బి సి ఎం సి, హయగ్రీవ, ఎన్సిసి భూములు సైతం అడ్డదారులో లాగేసుకున్నారు అని చెప్పారు వై.కా.పా ప్రభుత్వంలో ఎంత భూ అక్రమాలు జరిగాయో తెలియజేసే శ్వేత పత్రం విడుదల చేసాం జరిగిన ఈ భూఅవకతవకల మీద ప్రభుత్వం దృష్టి.పెట్టింది వీటన్నిటి మీద క్షుణ్ణంగా విచారణ చేసి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించా రు అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకుంటాం ప్రజాస్వామ్యం ఉపయో గకరంగా వాటిని వినియోగిస్తాం.వైసీపీ నేతలు, ఇష్టారాజ్యంగా అటు ఉత్తరాంధ్ర ఇటు విశాఖను దారుణంగా దోచుకున్నారు.అందుకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారు పేర్కొ న్నారు తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ దేవాదాయశాఖ అధికారి శాంతి ని విశాఖ భరించలేక పొయింది.అంత వీర వీగి పోయారు.విజయ సాయి రెడ్డి కి స్థానిక నేతలు చెప్పినా వినకుండా వత్తాసు పలికారు. చివరికి సీ.ఎం.కార్యాలయం నుంచి ఆదేశాలు వస్తే అపుడు విజయవాడ బదిలీ చెయించారు. విశాఖ లో విజయ సాయి రెడ్డి కుమార్తె పెరు మీద భూములు కొన్నారు అని ఆరోపించారు. ఈ సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పొలమర శెట్టి శ్రీనివాసరావు జిల్లా అధికార ప్రతినిధి యర్నాగుల జగదీశ్వ రరావు పాల్గొన్నారు.

## సింహాచలం అప్పన్న స్వామి ఆలయంలో.. శ్రీకాంత కృష్ణమాచార్యులు జయంతి ఉత్సవం



**సింహాచలం, పెన్ పవర్, జులై 18**

శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, సింహాచలంలో శ్రీకాంత కృష్ణమాచార్యులు జయంతి ఉత్సవాన్ని సింహాచలం అప్పన్న ఆలయంలో గురువారము ఆలయ ఈవో శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానాచార్యులు డాక్టర్ టి. పి. రాజగోపాల్, ఆలయ ప్రధాన అర్చకులు రమణమూర్తి, అర్చకులు, వేద పండితులు ఆధ్వర్యంలో కృష్ణమయ్య జయంతి అత్యంత వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ కృష్ణమాచార్యులు రాసిన అనేక వచనాలు, కీర్తనలను స్థానాచార్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయసహాయ కార్యనిర్వహణాధికారి ఎన్ ఆనంద్ కుమార్ డోనర్ కేతినీడు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జీకే వీధి ఎంపీపీ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి..

### ఎవరు మానసిక వైద్యం చేయించుకోవాలో ఎంపీపీకి తెలిసి వచ్చేలా చేస్తాం..

### ఎంపీపీకి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన మండల టిడిపి నేతలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ జూలై18**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రాల్లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ముక్కని రమేష్ ఆధ్వర్యంలో మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. గిరిజన ప్రాంతంలో మొదటి నుంచి గంజాయి, ఇతర మత్తు పదార్థాలు నియంత్రించడంలో తెలుగుదేశం పార్టీ చిత్త శుద్ధితో పనిచేస్తుందని తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కార్యకర్తలు స్పష్టం చేశారు. గూడెం కొత్త వీధి ఎంపీపీ బోయిన కుమారి వాస్తవాలు తెలియకుండా మాట్లాడటం సరికాదు అని ఆమె వైఖరి మార్చుకోవాలని హెచ్చరించారు.గిరిజన ప్రాంతంలో వసతి గృహ విద్యార్థులు గంజాయి,మత్తు పానీయాలకు బానిసలుగా మారి వారి జీవితాలు పాడు చేసుకుంటున్నారని వారు అన్నారు.గత వైసిపి ప్రభుత్వ హయాంలోనే గంజాయి సాగు ఎక్కువగా సాగిందన్న విషయాన్ని ఎంపీపీ బోయిన కుమారి గ్రహించాలని అన్నారు.మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పాడేరులో ఓటమిపాలు అయినంత మాత్రాన తక్కువ చేసి మాట్లాడే బోయిన కుమారి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉందనే విషయాన్ని గ్రహించాలని హెచ్చరించారు.మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరికి ఎవరిపై వ్యక్తిగత విమర్శలు చేయవలసిన అవసరం లేదని,గిరిజన వసతి గృహాల్లో ప్రస్తుతం ఉన్న వాస్తవాలు మాట్లాడుతుంటే వైసీపీ ఎంపీపీ బోయిన కుమారి జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు.ఎవరు మతిభ్రమించి మాట్లాడుతున్నారో ఎవరు మానసిక వైద్యం చేయించుకోవాలో త్వరలో స్థానిక ఎంపీపీకి తెలిసి వచ్చే విధంగా మండల తెలుగుదేశం పార్టీ గట్టి చర్యలు చేపడుతుందని తెలిపారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు మత్తు వదిలి ప్రజల కోసం పనిచేసి ప్రజల మెప్పు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముక్కలి మహేష్, మండల తెలుగు యువత అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి,క్లస్టర్ ఇంచార్జ్ గంట నలినీ కృష్ణ,మాజీ సర్పంచ్ పసుపులేటి రామకృష్ణ, స్థానిక వార్డు మెంబర్ తగ్గి శారదా, మండల టిడిపి నాయకులు ముక్కలి వాసుదేవరావు,జుర్రా గంగరాజు,బోయిన రామారావు,జుర్ర వెంకటలక్ష్మి, బూత్ కన్వీనర్లు లువ్వబు మత్స్య రాజు, కొండెముల గోవింద్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## మొట్టడం లక్ష్మణరావుకు ఘన నివాళి

### పాల్గొన్న పలువురు ప్రముఖులు వివిధ పార్టీల నాయకులు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 18**

భారత ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు తండ్రి మొట్టడం లక్ష్మణరావుకు పలువురు నాయకులు, అధికారులు, అనాధికారులు ఘన నివాళి అర్పించారు. భారత్ ఆదివాసి పార్టీరాష్ట్ర అధ్యక్షులు మొట్టడం రాజబాబు తండ్రి మొట్టడం లక్ష్మణరావు చనిపోయిన విషయం తెలిసిందే. ఆయన పెద్దకార్యం మండలంలో దేవరాపల్లి గ్రామంలో ఆయన స్వగృహంలో జరిగింది.ఆ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి రాష్ట్ర చైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ బాబురావు నాయుడు,మాజీ మంత్రి మత్సరాస మణికుమారి, మాజీ జడ్పీ చైర్పర్సన్ వంజంగి కాంతమ్మ, జిసిసి మాజీ చైర్మన్ ఎంవివిప్రసాద్,తెదేపా రాష్ట్ర కార్యదర్శి కిల్లు రమేష్ నాయుడు,తేదేపా నాయకులు దుచ్చరి చిట్టిబాబు, ఫైనాన్స్ డిపార్ట్మెంట్ జాయింట్ డైరెక్టర్ పాడి రామారావు,మెరైన్ డీఎస్పీ కాకూరి బాలరాజు,గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రిలతో పాటు పలువురు నాయకులు అధికారులు, అనాధికారులు,బంధు మిత్రులు పాల్గొని ఘననివాళి అర్పించారు.



# హత్యలు, దాడులతో అట్టుడుకుతున్న ఏ.పీ

## రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం శాంతిభద్రతలు నిర్వీర్యం -శాంతి భద్రతల పై చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేయాలి

## కేంద్ర ప్రభుత్వం స్వయం ప్రతిపత్తి కలిగిన ఏజె న్సీ తో శాంతిభద్రతలపై విచారణ జరిపిం చాలి

## వై.సి.పి శ్రేణులకు నాయకులకు పార్టీ అండగా ఉంటుంది -మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి

**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 18**

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది. ప్రజలు స్వేచ్ఛగా రోడ్లమీద తిరిగే పరిస్థితి లేదు. మరీ ముఖ్యంగా వైసిపి కార్యకర్తలు, నాయకులపై కూటమి శ్రేణులు చేస్తున్న దమనకాండ రోజురోజుకు మితి మీరిపోతుంది. దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాల తో రాష్ట్రంలోని శాంతి భద్రతల పరిస్థితి దిగజారి పోయిందని రాష్ట్ర మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుంచి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విధ్వంసాలను సృష్టిస్తోందని అన్నారు. వైసిపి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమాన్ని కాదని, అంతకన్నా ఎక్కువ సంక్షేమాన్ని అందిస్తాం అన్న కూటమి మాటలు నమ్మి, ప్రజలు అధికారాన్ని ఇస్తే.. గడచిన 45 రోజుల్లో 1000 కి పైగా దాడులు జరిగాయి. 31 మంది ప్రాణాలు బలిగొన్నారు. 35 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. 300 మందిపై హత్యాయత్నాలకు పాల్పడ్డారు. 400 ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేశారు. 500 పైగా ప్రైవేట్ ఆస్తులపై దాడులకు దిగారు. అలాగే ఆడపిల్లలపై అత్యాచారాలు పెరిగిపోయాయి. కొంతమంది ఆత్మహత్యలు చేసుకునే విధంగా కూటమి ప్రభుత్వం ప్రేరేపించిందని మాజీ మంత్రి అమర్నాథ్ వివరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలపై నమ్మకం జనం కోల్పోయారని ఆయన అన్నారు. వినుకొండలో పోలీసులు, ప్రజలు సాక్షిగా తమ పార్టీకి చెందిన మైనార్టీ యువజన నాయకుడిని నిర్ధాక్షిణ్యంగా రెండు చేతులు



నరికి హతమార్చారని అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ మిధున్ రెడ్డి మాజీ ఎంపీ రెడ్డప్పను కలిసేందుకు వెళితే కూటమి మూక లు వారిపై దారుణంగా దాడులు చేశారని, భారత రాజ్యాంగాన్ని కూటమి ప్రభుత్వం పక్కనపెట్టి, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నట్లు ఈ దురాగతాలను బట్టి అర్థమవు తోందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సైతం ఈ దాడులను ప్రోత్సహించటం దురదృష్టకరమని అమర్నాథ్ అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై చంద్రబాబు శ్వేత పత్రం విడుదల చేయాలను కుంటున్నారు. దానికన్నా ముందు రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంసకర సంఘటనలపై శ్వేత పత్రం విడుదల చేయాలని అమర్నాథ్ డిమాండ్ చేశారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం ఒక ఇండిపెండెంట్ సంస్థతో ఏపీలో జరుగుతున్న ఘటనలపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే వినుకొండలో జరిగిన ఘటనలో మరణించిన వైసిపి మైనార్టీ యువ జన నాయకుడి కుటుంబాన్ని మాజీ ముఖ్యమం త్రి జగన్మోహన్ రెడ్డి శు క్రవారం పరామర్శిస్తారని అమర్నాథ్ తెలియజేశారు. ఇదిలా ఉండగా విశాఖలోని ఎర్రమట్టి దిబ్బలు అంశంపై అమ ర్నాథ్ మాట్లాడుతూ చారిత్రక, పురావస్తు ఆధా రాలతో కూడిన ఈ ఎర్రమట్టి దిబ్బలను పరిర క్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నా రు. ఈ ప్రాంతంలో అనుమతులు లేకుండా రోడ్ల నిర్మాణం, భూమిని చదును చేయడం, మట్టిని తరలించడం వంటి పనులను వెంటనే నిలిపివే యాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. సి.ఆర్.జెడ్ నిబంధనలను విరుద్ధంగా ఇక్కడ కార్యకలాపా లు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ఎర్ర మట్టిదిబ్బల వద్ద చాలాకాలంగా పనులు జరు గుతున్నాయని కూటమి ప్రభుత్వం ఆరోపించిం ది. మరి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 45 రోజులైనా ఇంకా అక్కడ పనులు ఎందుకు జరుగుతున్నాయని అమర్నాథ్ ప్రశ్నిం చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి న వెంటనే ఈ పనులను ఎందుకు నిలిపివేయ లేదని అమర్నాథ్ ప్రశ్నించారు. ఎర్రబట్టిదిబ్బల పరిరక్షణకు అవసరమైతే ప్రజాప్రయోజన వ్యాజ్యం వేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని మాజీ మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు.

## గిరిజన రైతులకు వ్యవసాయ ఋణాలు మంజూరు చేయాలి

**బీసీవై పార్టీ పాడేరు ఇంచార్జ్:కిల్లో రాజన్**



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/ గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 18**

గిరిజన రైతులకు ప్రభుత్వం వ్యవసాయ రుణాలు మంజూరు చెయ్యాలని జెసివై పార్టీ పాడేరు ఇంచార్జ్ కిల్లో రాజన్ డిమాండ్ చేశారు. గిరిజన రైతులకు వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం సబ్సిడీ కింద వ్యవసాయ ప్రోత్సాహక రుణాలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని అన్నారు. గతంలో ప్రత్యేక రుణాలు గిరిజన రైతులకు ఐటీడీఏ ద్వారా అందించేవారని ఇప్పుడు రాను రాను రైతులకు రుణాలు ఇవ్వడం మర్చిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఖరీఫ్ సీజన్ కాబట్టి ప్రభుత్వం సకాలంలో రైతులకు రుణాలు ఇస్తే రైతులకు ప్రోత్సాహకంగా ఉంటుందని, దీని ద్వారా వ్యవసాయ పెట్టుబడులు పెట్టుకోటానికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.గిరిజన ప్రాంతంలో అధిక భాగం మెట్ట ప్రాంతం కావడంతో సమయానికి పెట్టుబడికి పెట్టకపోతే సరిగ్గా పంట చేతికి రాదు అని,మెట్ట ప్రాంతం వల్ల సాగునీరు కొరత, వర్షపు నీరు తోనే పంటలు పండే పరిస్థితి ఉంది.కాబట్టి రైతులకు తగు సమయానికి ప్రభుత్వం స్పందించి గిరిజన రైతులకు ఐటీడీఏ ద్వారా, బ్యాంకుల ద్వారా ప్రత్యేక సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలనిరాజన్ డిమాండ్ చేశారు.

## సచివాలయాల్లో ఆధార్ క్యాంప్‌లను సద్వినియం చేసుకోండి...

**మండల అభివృద్ధి అధికారి జె.రాంబాబు......**



**నాతవరం పెన్ పవర్ ( జులై 18)**

ఈనెల 23 నుంచి 27 వరకు సచివాలయాల్లో ఆధార్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని నాతవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె.రాంబాబు అన్నారు.గురువారం వైడిపేట సచివాలయాన్ని సందర్శించి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుంచి పైబడిన ప్రతి ఒక్కరు ఆధార్ నూతనంగా నమోదు చేయించడం గురించి గానీ ఇతర మార్పులకి సంబంధించిన సచివాలయాల్లో చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు అనంతరం ఆయన వెన్నలపాలెం మరియు మర్రిపాలెం అంగన్వాడి కేంద్రాన్ని రక్షిత మంచినీటి పథకాలను తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి రమణ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కపుట్టు లో బోరుబావి నిర్మాణ శంకుస్థాపన చేసిన వైసీపీ నేత వి వి ఎన్ మూర్తి, సర్పంచ్ పూలమోతి

**జిల్లా పరిషత్ నిధులు 1.40 లక్షలు కేటాయించిన జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర**





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 18**

ముంచంగిపుట్టు మండలం, కర్రీముక్కిపుట్టు పంచాయతీ, మొక్కపుట్టు గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు లక్ష నలభై వేల రూపాయలు కేటాయించి బోరు బావి నిర్మాణా పనులకు వైసీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మా రావు ఆధ్వర్యంలో వైసీపీ నాయ కులు వివిఎన్ మూర్తి, సర్పంచ్ గల్లెల పూలమొత్తి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ మొక్కపుట్టు గ్రామంలో త్రాగునీటి సౌకర్యంలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ గల్లేలా పూలమోతి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర దృష్టికి తీసుకొని వచ్చారని, దీంతో స్పందించిన ఛైర్ పర్సన్ సుభద్ర బోరుబావి నిర్మాణానికి 1,40,000రూపాయల జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేశారన్నారు. ఆ నిధులతో ఈరోజు బోరుబావి ఏర్పాటు చేయడం జరిగిందని, దీంతో గ్రామంలో మహిళకు నీటి కష్టాలు తీరిందని, ప్రతి యొక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బోరు బావి ఏర్పాటు చెయ్యడంతో గ్రామ మహిళలు హర్షంవ్యక్తం చేశారు. బోరు బావి నిర్మాణ పనులు శంకుస్థాపన కార్యక్రమంలో వైసీపీ నేతలు జి అర్జున్, జర్జుల ఉపసర్పంచ్ సాదురం, గ్రామ సచివాలయ కన్వీనర్ రాంప్రసాద్, రాంబాబు, జగన్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన





**సింహాచలం, పెన్ పవర్, జులై 18**

శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలంలో అత్యంత వైభవంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన జరిగింది. గురువారం ఆలయ వైదిక సిబ్బంది ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పార్చన, జరిపించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసమూర్తి తెలియజేశారు. ఉదయం స్వామివారికి స్వర్ణపుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామివారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

## బస్కి పంచాయితీలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి -సిపిఎం పార్టీ





**అరకులో పెన్ పవర్ 18**

అరకులోయ మండలంలో బస్కి పంచాయితీ కొర్రాగుడ కంజరితోట బరెంగి బంద గ్రామాల్లో తలనొప్పి కడుపు నొప్పి చలిజ్వరాలతో బాదపడుతున్నారని, సీజనాల్ వ్యాధులతో గిరిజనులు చనిపోతున్నారని, సమస్యలు పునరువృతం కాకుండా ప్రతి ఒక్కరికి రక్త పరిక్షలు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు, సీజనల్ వ్యాధులతో గిరిజనులు ఇబ్బంది పడుతున్నారని,అలాగే బరెంగిబంద ట్రాబల్ వెల్ఫేర్ పాఠశాల 20 సంవత్సరాలు కావస్తున్న ఈ భవనం వర్ష కాలంలో కారుతుంది విద్యార్థులు నేలమీద కూర్చుని చదువుకోలేక పోతున్నారు 26 మంది విద్యార్థులు ఉన్నారు ఈ పాఠశాలకు నూతన భవనం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మంచి నీరు సమస్య తీవ్రంగా ఉంది మరుగుదొడ్లు కి రన్నింగ్ వాటర్ లేదు, వంట శాల లేదు, ఈరకమైన సమస్యలుతో విద్యార్థులు ఎదుర్కొంటు చదువులు సాగిస్తున్నారు, కిల్లోగుడ గ్రామనండి వాగు వంకలు దాటి పాఠశాలకి చేరుకోవాలి, పిల్లలు ఇంటికి వచ్చె వరకు తల్లి దండ్రులు బిక్కు బిక్కు మని ఎదురు చూస్తుఉంటున్నారు.అదికారులు స్పందించి సమస్య పరిష్కారం చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేస్తున్నాను.

## మీడియా ప్రతినిధులపై విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**మండల కూటమి పార్టీల నాయకులు**

**చింతపల్లిజులై 17 పెన్ పవర్**



మహా న్యూస్ ఎండి మారేళ్ల వంశీపై, పలు మీడియా ప్రతినిధులపై రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి విలేకరుల సమావేశంలో చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని చింతపల్లి మండల కూటమి పార్టీల నాయకులు అన్నారు. గురువారం నాడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భాగంగా తెదేపా అరకు పార్లమెంట్ సభ్యులు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు, ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి లు మాట్లాడుతూ విజయసాయిరెడ్డి మీడియాపై, మీడియా ప్రతినిధులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని నిరసన తెలుపుతూ డిమాండ్ చేశారు. బాధ్యతాయుతంగా ఉన్న జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న విజయసాయిరెడ్డి ఉన్నత విద్యావంతుడు, రాజ్యసభ సభ్యుడు అయ్యుండి కూడా ఇటువంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరమని, ఈయన్ని రాజ్యసభ పదవి నుండి బహిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిందాడ చిన్న, మర్రి మంగ్లు, కూటమి అభ్యర్థులు పాల్గొన్నారు.

## మన్య ప్రాంతంలో జనసేన పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం

**జనసేన మండల అధ్యక్షుడు బుజ్జిబాబు.**

**చింతపల్లి జులై 17 పెన్ పవర్**



మన్య ప్రాంతంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ సభ్యత్వాలు నమోదు కార్యక్రమం చేస్తున్నామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పలు వీధుల్లో జనసేన సభ్యత్వ కార్యక్రమాన్ని జోరు వానలోనూ ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి పార్టీలకు చెందిన తెదేపా నాయకుడు పెదిరెడ్ల బేతాళుడు, జనసేన నాయకుడు దూనబోయిన రమణ తదితరులు పాల్గొన్నారు.

## వాడే కొద్ది ఎక్కువ అయ్యేది... దొంగిలించలేనిది “విద్య”

**బాలరేవుల విద్యార్థులకు పలక బలపాలు అందజేసిన తాసిల్దార్ రాజేశ్వరరావు**



**కొయ్యూరు పెన్ పవర్ జూలై 18**

ఎంత వాడితే అంత ఎక్కువ అయ్యేది, పరులచే దొంగిలించబడినది ఒక్క విద్య మాత్రమేనని, ప్రతి ఒక్క తల్లిదండ్రులు విద్య యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని తమ పిల్లలను విధిగా బడిబాట పట్టించాలని కొయ్యూరు తాసిల్దార్ రాజేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని బాలరేవుల గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పలకలు, బలపాలు, పెన్నులు, పెన్సిళ్లు తదితర స్టేషనరీ సామాగ్రి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్య లేనివాడు వింత పశువు అన్నారు. విద్యకు దూరమైతే ఈ ప్రపంచానికే దూరమైనట్టు లెక్క అని అన్నారు. నేటి ఆధునిక యుగంలో విద్య లేనిదే మనిషి మనుగడ కష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ డి టి దుమంతి సత్యనారాయణ, ఏ ఎస్ ఓ చైతన్య, మండల సర్వేయర్ సత్యనారాయణ, వీఆర్వో పండయ్య, కంప్యూటర్ ఆపరేటర్ లోవరాజు, ఓఎస్ ప్రసాద్, ఉపాధ్యాయుడు పురం అప్పారావు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 73 వ వార్డులో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి: టిడిపి



**గాజువాక, పెన్ పవర్ జూలై 18**

జీవీఎంసీ 73 వ వార్డులో భవనిర్మాణదారుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ప్రతిపక్ష పార్టీ నాయకులు పై వారికీ సహకరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవలని గాజువాక తెలుగుయువత అధ్యక్షుడు బలగ బాలునాయుడు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారం నుంచి దూరమైనా జీవీఎంసీ 73వ వార్డులో మాత్రం ఇంకా వైసీపీ అవినీతి పాలన కొనసాగడం దురదృష్టకరం అనీ తెలిపారు గాజువాక జోన్ ఏసీపీ శ్రీలక్ష్మీనీ కలసి వార్డులో జరుగుతున్న అక్రమ వసూళ్లపై తక్షణమే చర్యలు తీసుకోవలనీ కోరారు.

## మూగజీవుల స్నేహం



**చింతపల్లి జులై 17 పెన్ పవర్**

మనుషుల మధ్య విలువలు అన్నీ తెలిసిన స్నేహ బంధాలు విడిపోతున్న ఈ సమాజంలో మూగజీవులు దోస్తీ చేస్తూ కలిసిమెలిసి తిరుగుతుండడం చూపర్ లను ఆకట్టుకుంది చింతపల్లిలో సంత మార్కెట్ దగ్గరలో గేదెపై సుకనం ఎక్కి కూర్చోవడం అందరికీ ఆకర్షించే ఈ రెండు జాతి వైరం మరిచి ఒకదానిపై ఒకటి కలసి చింతపల్లి మార్కెట్లో తిరగడాన్ని పలువురు ఫోటోలు చిత్రీకరించారు.

## కమనీయం అప్పన్న కల్యాణం సింహాచలం





**సింహాచలం, పెన్ పవర్, జూలై 18**

శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## ఆదిపత్య "ఆశ" లేదు... పదవులపై "కోరిక" లేదు

**మండల బిజెపి నేత మేడిబోయిన చక్కరరావు స్పష్టీకరణ**

**కొయ్యూరు పెన్ పవర్ జూలై 18**



సాధారణ బిజెపి కార్యకర్తగా చిత్తశుద్ధితో అంకిత భావంతో ప్రజలకు చేతనైన సేవ చేస్తూ తద్వారా పార్టీ బలోపేతంలో పాత్ర వహిస్తూ ముందుకు సాగడమే తన ఉద్దేశం తప్పా, తనకు పార్టీలో ఆధిపత్యం సాధించాలని ఆశ లేదని, పదవులపై కోరిక కూడా లేదని మండల బిజెపి నేత మేడిబోయిన చక్కరరావు స్పష్టం చేశారు. మండల బిజెపి అధ్యక్షుడిగా తాను నియమింపబడుతున్నట్టు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. బిజెపి సిద్ధాంతాలు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ పాలనకు ఆకర్షితుడునై, అలాగే స్వర్గీయ లోకుల గాంధీ ఏజెన్సీ అభివృద్ధికై పడ్డ శ్రమకు ముగ్ధుడు మాత్రమే సార్వత్రిక ఎన్నికల ముందు టిడిపి నుండి బిజెపిలో చేరినట్టు ఆయన అన్నారు. తన పనితనాన్ని మెచ్చి పార్టీ పెద్దలు భవిష్యత్తులో తనకు ఏదైనా పదవి ఇస్తే ఆ పదవికి న్యాయం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## ప్రధానమంత్రి ఆది ఆదర్శ గ్రామ యోజనలో డి.చింతల వీధి గ్రామం ఎంపిక

**స్థానిక సర్పంచ్ సమిడే వెంకట పూర్ణిమ**

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/ హుకుంపేట,పెన్ పవర్,జూలై 18**



అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం హుకుం పేట పంచాయతీలో ప్రధాన మంత్రి ఆది ఆదర్శ గ్రామ యో జన మోడల్ విలేజ్ పథకంలో డి.చింతల వీధి గ్రామం ఎంపిక అయ్యిందని స్థానిక సర్పంచ్ సమీడ వెంకటపూర్ణిమ తెలి పారు. కావున ఈ నెల 20వ తారీకు శనివారం ఉదయం 10 గంటలకు డి.చింతలవీధి గ్రామంలో గ్రామాభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను గురించి,ఇతర సమస్యలను గురించి చర్చించటానికి గ్రామసభ నిర్వహించటం జరుగుతుందని, కావున పంచాయతీ ప్రజలు, ముఖ్యంగా డి.చింతల వీధి ప్రజలు గ్రామ సభలో పాల్గొవాలని, గ్రామాలలో నెలకొన్న సమస్యలను గ్రామ సభలో తెలియజేయాలని సర్పంచ్ పూర్ణిమ ఒక ప్రకటనలో తెలిపారు.

## జనసేన క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం ప్రారంభం

**జనసేన అరకు పార్లమెంట్ కార్యనిర్వహక సభ్యులు గొర్లె వీర వెంకట్**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 18**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ కార్యనిర్వహక సభ్యులు గొర్లె వీర వెంకట్ ఆధ్వర్యంలో ప్రారంభించటం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అంకితభావంతో సేవ చేయాలనుకునే ప్రతి ఒక్కరూ జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం పొందవచ్చునని తెలిపారు. అవకాశవాద రాజకీయాలు చేసేవారు, స్వార్థపరులు, వ్యక్తిగత ఏజెండాతో పని చేసే వారికి జనసేన పార్టీలో స్థానం లేదని అన్నారు. క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు కొయ్యం బాలరాజు, ఉపాధ్యక్షులు సిద్ధార్ధ మార్క్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు పరమేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ విధానాలే విశాఖ ఉక్కు కర్మాగారం మనుగడకు ముప్పుగా పరిణమించింది

**గాజువాక: పెన్ పవర్, జూలై 18**

విశాఖ స్టీల్ ప్లాంట్ ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని కేంద్ర ప్రభుత్వం కుట్రల తోనే సృష్టిస్తుందని అఖిల భారత ఐ టి యు ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తపన్ సేన్ తీవ్రంగా విమర్శించారు. నేడు స్టీల్ సి ఐ టి యు ఆధ్వర్యంలో ట్రైనింగ్ సెంటర్ ఆడిటోరియం లో సంక్షోభంలో విశాఖ ఉక్కు-పరిష్కారం ఎలా"అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అఖిల భారత సి ఐ టి యు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ మాట్లాడుతూ కేంద్రంలో మరొకసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నేటికీ కొనసాగించాలనే ఆలోచనతోనే ఉందని ఆయన అన్నారు. పోరాటాల ఫలితంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఆదుకుంటామని చెబుతున్న ప్రభుత్వం తక్షణమే స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ చేపట్టాలని కోరారు. దీనికోసం విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం స్వాగతిస్తున్నామని అన్నారు. తక్షణమే సొంత గనులు కేటాయించాలని కోరారు. దీనిపై కార్మిక వర్గం అనునిత్యం పర్యవేక్షణ చేస్తూ ప్రభుత్వ, ఉన్నత యాజమాన్యాలు అనుసరిస్తున్న వ్యతిరేక చర్యలను కార్మిక వర్గానికి తెలియజేస్తూ చైతన్యవంతమైన పోరాటాలను మరింత ఉద్ధృతం చేయాలని ఆయన వివరించారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ ఇస్కో సుదీర్ఘ పోరాటమని ఆయన అన్నారు. నేటి వరకు విశాఖ స్టీల్ కార్మిక వర్గం చేస్తున్న పోరాట ఫలితమే నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ సంఖ్యాబలం తగ్గిందని, రాష్ట్రంలో ప్రభుత్వం మారిందని ఆయన అన్నారు. కార్మిక సంఘాలు మరింత ఐక్యంగా పాలకులపై ఒత్తిడి కలిగించే విధంగా పోరాట రూపకల్పన మరియు స్పష్టమైన నిర్ణయాలతో కార్మిక చైతన్య పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మరొక ముఖ్య వక్త మాజీ స్టీల్ ప్లాంట్ సిఎండి వై శివసాగర్ రావు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు స్టీల్ వినియోగం పైనే ఉందని ఆయన అన్నారు. దానికి అనుగుణంగానే 2030 నాటికి దేశం 300 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించిందని ఆయన వివరించారు. నేటి సంక్షోభ నివారణకు దీనికి అవసరమైన ముడి ఇనుప ఖనిజపు నిలువలను కేంద్ర ప్రభుత్వం కేటాయించాలని ఆయన అన్నారు. గతంలో బైలదిల్ల 4,5 బ్లాక్ కుల




నుంచి వచ్చే ముడి ఇనుప ఖనిజ ఒప్పందాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్విరామంగా అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన వివరించారు. నేటి మార్కెట్లో ఉన్న డిమాండ్ కి అనుగుణంగా ఉత్పత్తిని పెంచే విధంగా చర్యలు తీసుకుంటూ, దీనికి అవసరమైన ఆదేశాలను ప్రభుత్వాలకు వివరించే సమయంలో మన పరిశ్రమ అభివృద్ధికి దోహదపడే నిర్ణయాలను తీసుకోవాలని ఆయన అన్నారు. దీనికి అవసరమైన మానవ వనరులను ఉపయోగించే సమయంలో తగు జాగ్రత్తలను తీసుకుంటు వారిని ప్రోత్సహించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. కనుక ఆ విధంగా యాజమాన్యాలు కృషి చేస్తే ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవచ్చునని ఆయన వివరించారు. మరొక వక్త స్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ లలిత్ మిశ్రా మాట్లాడుతూ పరిశ్రమ తల్లి లాంటిదని దీనిని కాపాడుకోవడం కొడుకుల గా మనందరి బాధ్యతగా గుర్తించాలని ఆయన అన్నారు. దీనిపై అనునిత్యం కాపాడుకునే విధంగా కార్మిక వర్గం చైతన్యవంతమైన పోరాటాలలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర సి ఐ టి యు ప్రధాన కార్యదర్శి సి.హెచ్ .నర్సింగరావు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితికి స్టీల్ ప్లాంట్ లోని ఉన్నత యాజమాన్యం ప్రధాన బాధ్యుడని స్టీల్ మంత్రికి వివరించామని అన్నారు. ఇక్కడ యాజమాన్యం




అనాలోచిత నిర్ణయాల వల్ల కర్మాగారంలో కార్మికులు, యంత్రాలు తీవ్రంగా నష్టపోయారని ఆయన వివరించారు. దీనిపై కార్మికులలో చైతన్యం కలిగించి తద్వారా ఉద్యమ రూపకల్పనతో పాటు ఐక్య ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్టీల్ ప్లాంట్ మాజీ డైరెక్టర్ ఆపరేషన్ విభాగం కె కె రావు మాట్లాడుతూ యాజమాన్యం, కార్మికులు సమన్వయంతో పని చేయడం ద్వారా ఉత్పత్తి నాణ్యత మన కర్మాగార గౌరవాన్ని మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఆ దిశగా ప్రయత్నం చేయడానికి యాజమాన్యం కృషి చేస్తే ఈ సంక్షోభాలను అధిగమించడం పెద్ద విషయం కాదని ఆయన అన్నారు. ఈ సదస్సులో మాజీ ఈడి ఫైనాన్స్ జి ఎస్ ఎన్ మూర్తి, సభాధ్యక్షుడుగా స్టీల్ సి ఐ టి యు అధ్యక్షుడు వైటిదాస్, సదస్సు తీర్మానాన్ని స్టీల్ సి ఐ టి యు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి ప్రవేశపెట్టారు. దీనిలో స్టీల్ సి ఐ టి యు గౌరవాధ్యక్షుడు జె అయోధ్య రామ్, ఇతర సంఘాల ప్రతినిధులు సిహెచ్ సన్యాసిరావు, డి సురేష్ బాబు, డివి రమణారెడ్డి, పరంధామయ్య, స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ అధ్యక్షుడు జి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ, జగ్గు నాయుడు, నగర సి ఐ టి యు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె ఎం శ్రీనివాస్, ఆర్ వి ఎస్ కుమార్, పబ్లిక్ సెక్టార్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ జోతేశ్వరరావు, కుమార మంగళం, స్టీల్ సిఐటియు నాయకులు పి శ్రీనివాసరాజు, బి అప్పారావు, టివి కె రాజు, గంగాధర్, నీలకంఠం, బి తౌడన్న, పుల్లారావు, మరిడయ్య, కెవి సత్యనారాయణ, బి మహేష్ తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## పలు నూతన రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే తోయాక జగదీశ్వరి..





**కురుపాం : పెన్ పవర్ జూలై 18**

మండలం లో నిర్మాణం పూర్తి అయిన పలు రోడ్లు కురుపాం పంచాయతీ లో తోటపల్లి గుణుపూర్ రహదారి నుండి సీతంపేట గ్రామం వరకు 70 లక్షల రూపాయల వ్యయంతో1.08 కిలోమీటర్లు నిర్మించిన తారు రోడ్డు ను మరియు మండలంలో గుమ్మ పంచాయతీ తోటపల్లి గుణుపూర్ రహదారి నుండి కోన గూడ గ్రామం వరకు 1.2 లక్షల రూపాయల వ్యయంతో 1420 మీటర్లు నిర్మించిన తారు రోడ్డు నునియోజవర్గ ఎమ్మెల్యే జగదీశ్వరి ప్రారంభించారు..ఆమె మాట్లాడుతూ నియోజక వర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని కూటమి ప్రభుత్వం లో హామీలు అన్ని నెరవేరుతాయని అన్నారు,ఆమె వెంట నియోజక వర్గ నాయకులు,మాజీ ఎ ఏం సి చైర్మన్లు కోలా రంజిత్ కుమార్ డొంకాడ రామకృష్ణ, మాజీ గ్రంథాలయ చైర్ పర్సన్ దత్తి లక్ష్మణరావు టిఎన్ఎస్ఎఫ్ మీడియా కోఆర్డినేటర్ చంద్ర పండా మరియు అధికారులు ఇతర నాయకులు అభిమానులు ఉన్నారు.

## క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు






**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 18**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వ్యవసాయ అధికారి తుచ్చ మధుసూదన్ రావు మండలంలో పలు గ్రామాలలో క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించారు. పచ్చి రొట్ట ఎరువులుగా వాడే జనము పంటలను పరిశీలించారు.జీకే వీధి మండలంలో వర్షాలు పడుతుండటంతో రైతులు పంట పొలాలలో విరివిగా పనులు చేస్తున్నారని, వరి నారుమడులు తీసి నాట్లు వేయటం జరుగుతుందని తెలిపారు. జీకే వీధి మండలంలో సుమారు 7,500 ఎకరాలలో వరి సాగు నమోదు కావచ్చు అని అన్నారు. ఆయనతోపాటు విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ పరమేష్ పాల్గొన్నారు.

## మాకవరపాలెం పోలీస్ స్టేషన్లో.. ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా ఎస్పీ ఎం దీపిక



**అనకాపల్లి, పెన్ పవర్, జూలై 18**

నర్సీపట్నం సబ్ డివిజన్ పరిధి, మాకవరపాలెం పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపిఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఫిర్యాదుల పట్ల సకాలంలో స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. అనకాపల్లి, జిల్లా ఎస్పి ఎం.దీపిక బాధ్యతలు చేపట్టిన తరువాత నర్సీపట్నం సబ్ డివిజన్ పరిధిలోని మాకవరపాలెం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్టేషన్ రికార్డ్స్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే నేరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి. తరుచు రిపోర్ట్ అవుతున్న నేరాలు గురించి ఆరా తీశారు. నేర చరిత్ర మరియు చెడునడత కలిగిన వ్యక్తుల వివరాలు తెలుసుకుని వారికి కౌన్సిలింగ్ చేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాల న్నారు. ఆ గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసు కోవాలన్నారు. స్టేషన్లో రిసెప్షన్ పుస్తకం తప్పకుండా మెయింటైన్ చేయాలని సూచించారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ చేస్తూ నేర నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పి ఎస్.అప్పలరాజు, మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరి జిల్లా ఎస్పీ వివరించారు.

## జిల్లా ఎస్పీ దీపిక ఆదేశాలతో.. అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించిన పోలీసులు





**అనకాపల్లి, పెన్ పవర్, జూలై 18**

జిల్లా ఎస్పీ ఎం. దీపిక ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది జూలై 17న మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు. కోడి పందాలు, జూదం తదితర లు అరికట్టేందుకు బుచ్చేయ్య మండలంలోని వడ్డాది గ్రామ సమీపంలో పోలీసులకు రాబడిన సమాచారం మేరకు పేకాట ఆడుతున్న వారిపై రైడ్ చేసి ఒక కేసు నమోదు చేసి, 12 మంది నిందితులను అరెస్టు చేసి, రూ.18,340/- నగదు ను స్వాధీనం చేసుకున్నారు. పాయకరావుపేట, వైభవ్ టౌన్షిప్ ఆర్చ్ వద్ద అనుమానాస్పద వ్యక్తిని పోలీసులు తనిఖీ చేయగా అతని వద్ద 2 కేజీల గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డాడు. మధ్యవర్తుల సమక్షంలో గంజాయిని, మోటార్ సైకిల్ ను, మద్యం సేవించి వాహనాలు నడిపిన 8 గురుపై కేసులు నమోదు చేశారు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 210 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.53,355/-లు విధించారు. జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 7 కేసులు నమోదు చేసి, ఇద్దరు నిందితులను అదుపులోనికి తీసుకుని, 2,350 లీటర్ల బెల్లం పిలుపును ధ్వంసం చేసి, ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు అదుపులోనికి తీసుకొని, 40 టన్నుల ఇసుకను, 2 లారీలను స్వాధీనం చేసుకుని, జరిమానా విధించారు. జిల్లా ఎస్పీ బాధ్యతలు చేపట్టిన తరువాత పోలీసు అధికారులతో మమేకమై, అసాంఘిక కార్యకలాపాలు నియంత్రించాలని, ఫిర్యాదుదారులకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు, నూతనంగా అమలవుతున్న మూడు చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎస్పీ దీపిక ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టి, కొత్త చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీకాంత కృష్ణమాచార్యులు సంకీర్తన జయంతి

**త్వరలో స్వామివారి ఆలయంలో నాద నీరంజనం కార్యక్రమం -ఈవో శ్రీనివాసమూర్తి**

**అనకాపల్లి, పెన్ పవర్, జూలై 18**




శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, సింహాచలం త్వరలో ప్రత్యక్ష పరోక్ష పద్ధతిలో స్వామివారి ఆలయంలో నాద నీరంజనం కార్యక్రమం నిర్వహిస్తామని ఈవో శ్రీనివాస్ మూర్తి తెలిపారు. ఈరోజు శ్రీకాంత కృష్ణమాచార్యులు సంకీర్తన జయంతి ఉత్సవాన్ని సింహాచలం అప్పన్న ఆలయంలో గురువారము ఆలయ ఈవో శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానాచార్యులు డాక్టర్ టి. పి. రాజగోపాల్, ఆలయ ప్రధాన అర్చకులు రమణాచార్యులు, అర్చకులు, వేద పండితులు ఆధ్వర్యంలో కృష్ణమయ్య సంకీర్తన జయంతి అత్యంత వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ కృష్ణమాచార్యులు సంకీర్తన జయంతిని. పురస్కరించుకొని ఆలయములో నాద నీరంజనం అనే కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు ప్రత్యక్షంగా పరోక్షంగా వీక్షించే విధంగా రూపకల్పన చేయటానికి నేడు లాంచనప్రాయముగా సంకల్పించడం జరిగింది త్వరలో ఈ కార్యక్రమాన్ని ప్రతినిత్యం భక్తులకు ప్రత్యక్షంగా పరోక్షంగా భక్తులు వీక్షించే విధంగా రూపకల్పన చేసి అందించడం జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ శ్రీనివాసమూర్తి ఈ సందర్భంగా తెలిపారు.

# క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను సద్వినియోగం చేసుకోండి

### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్







**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/ గూడెం కొత్తవీధి, పెన్ పవర్,జూలై 18:**
జిల్లా యంత్రాంగం సహకారంతో వై.ఎస్. జయమ్మ మెమోరియల్ ట్రస్ట్ మరియు గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సంస్థల ఆద్వర్యంలో నిర్వహిస్తున్న క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను పాడేరు డివిజన్ ఫరిదిలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ కోరారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఆయా సంస్థల ప్రతినిధులు,పిహెచ్ సిల వైద్యాదికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జయమ్మ ట్రస్ట్,గ్రేస్ ఫౌండేషన్ సంస్థలు జిల్లా యంత్రాంగంతో ముందుకు వచ్చి మన ప్రాంత ప్రజలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిచడం ఒక మంచి అవకాశంగా భావిస్తున్నానని,అటువంటి అవకాశాన్ని మన ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని వైద్యాదికారులను ఆదేశించారు. ఐటిడిఎ ఫరిదిలోని అన్ని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేక వైద్య శిభిరాలు నిర్వహించి క్యాన్సర్ స్క్రీనింగ్ చేయడం జరుగుతుందని, అందులో ముఖ్యంగా రొమ్ము, గర్భాశయ, నోటి క్యాన్సర్లు ప్రాధమికంగా గుర్తించడానికి మెమోగ్రాం, పేప్ స్క్రీనింగ్ చేయడం జరుగుతుందని,అందులో అనుమానం ఉంటె ఆల్ట్రా సౌండ్ పరీక్ష ద్వారా శరీరంలో అవసరమైన ఒక స్యాంపిల్ పార్టును తీసి బయాప్సి కి పంపించడం జరుగుతుందని వివరించారు. బయాప్సిలో పోజిటివ్ వచ్చిన వారిని హోమీబాబా క్యాన్సర్ కేంద్రానికి తరలించి చికిత్సలు అందిస్తారని కలెక్టర్ వివరించారు.పి హెచ్ సి వైద్యాధికారులు ఎఎన్ఎం, ఆశాల ద్వారా అర్హులైన వారికి అవగాహన కల్పించి వైద్య శిభిరాలకు తరలించాలని సూచించారు.ఐటిడిఎ పిఒ వి. అభిషేక్ మాట్లాడుతూ, వైద్యాదికారులకు ఇప్పటికే సూచనలు జారీ చేసామని, ఐతే మధ్యలో ఎన్నికలు వచ్చినందున కొంత గ్యాప్ వచ్చిందని,ఎఎన్ఎం, ఆశాలతో సమావేశాలు నిర్వహించి వారికి అవగాహన కల్పించడం జరుగుతోందని,ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల వారీగా అర్హులను గుర్తించి స్క్రీనింగ్ పరీక్షలకు తరలించే విధంగా చర్యలు తీసుకున్నామని వివరించారు.వై.ఎస్. జయమ్మ మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధి రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ,గత 11 ఏళ్లుగా రొమ్ము, గర్భాశయ, నోటి క్యాన్సర్ల స్క్రీనింగ్ పరీక్షలను రెండు లక్షల మందికి నిర్వహించామనితెలిపారు. దేశంలో 18 శాతం మంది అవగాహన లేక క్యాన్సర్ తో మరణిస్తున్నారని తెలిపారు. క్యాన్సర్ ప్రమాదకరమే అయినప్పటికీ ముందస్తుగా గుర్తించి తగు చికిత్స పొందితే ప్రాణాంతకం కాదన్నారు.ఐతే స్త్రీలు రొమ్ము,గర్భాశయ పరీక్షలకు సంకోచిస్తున్నారని తద్వారా రోగాన్ని గుర్తించ లేక సమస్యలు తెచ్చుకుంటున్నారని తెలిపారు. వారికి పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా పాడేరు ఆసుపత్రిలో సెకండ్ లెవల్ పరీక్షకు ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ ఉన్నప్పటికీ రేడియాలజిస్ట్ లేనందున,అరకు నుండి రేడియాలజిస్ట్ ను డిప్యూటేషన్ పై నియమించాలని కలెక్టర్ ను అభ్యర్ధించారు.మలేరియా కారణంగా ఒక్క మరణమూ సంభావి0చ రాదని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టంగా ఆదేశాలు జారీ చేసారు.గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మూడు ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు,డిఎంహెచ్ఓ, డిఎంఓ, జిల్లాలోని పిహెచ్ సిల వైద్యాధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ,గతంలో కంటే పోజిటివ్ కేసులు తగ్గాయని అందువల్ల మలేరియా తగ్గిందని చెప్పలేమని ఎత్తి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.కేసుల సంఖ్య పెరిగితే పి హెచ్ సి లో పని పెరుగుతుందని భావించ వద్దని, కేసులు పెరిగితే టెస్టులు ఎక్కువుగా చేస్తున్నట్లు గుర్తించాలని, మరణం లేకుండా చికిత్స అందించడమే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. మొదటి రౌండ్ స్ప్రేయింగ్ పూర్తి అయినందున రెండవ రౌండ్ స్ప్రేయింగ్ ఇంటిలోపల కూడా చేయాలని స్పష్టం చేసారు. పిహెచ్ సి ఫరిధిని ఏడు సిగ్మెంట్లుగా విభజించి ప్రతి సిగ్మెంట్ లో ఒక్కో రోజు స్ప్రేయింగ్ చేయాలని, ఇంటి లోపల చేయటానికి ఒప్పుకోనివారిని ఒప్పించాలని, ఆయా గ్రామాలలోని పెద్దల లేదా ఎన్జిఓల సహకారం తీసుకోవాలని సూచించారు. మలేరియా, డెంగ్యు పరీక్షలకు ప్రజలు మన వద్దకు రాక ముందే మనమే వారి వద్దకు వెళ్లి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులు, వైద్యాధికారులు, సిబ్బంది, పంచాయతి సిబ్బంది అందరూ ప్రత్యేక దృష్టి సారించి మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎఎన్ఎం, ఆషాలకు అవసరమైన శిక్షణను అందించి ర్యాపిడ్ కిట్లను అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా అవసరమైన మందులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఒక ప్రాంతంలో పోజిటివ్ గుర్తిస్తే వెంటనే చికిత్స అందించడంతో పాటు ఆ ఇంట్లో వాళ్ళందరికీ చికిత్స అందించాలని, ఆ ప్రాంతంలో మాస్ స్క్రీనింగ్ నిర్వహించాలని సూచించారు. హైరిస్క్ ప్రాంతాలలో మరింత దృష్టి సారించాలన్నారు. నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి ఆయిల్ బాల్స్ వేయాలని, గంభూషియ చేప పిల్లలను వదలాలని, ఎస్ హెచ్ జి ల సహకారం తీసుకోవాలని ఆదేశించారు. ఇంటింటి ఫీవర్ సర్వేలు నిర్వహించాలని, యాంటీ లార్వా కార్యక్రమాలు ఉధృతం చేయాలని ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని, వాటిపై విస్తృత ప్రచారం గావించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు వి. అభిషేక్, సూరజ్ గనోరే, జిల్లా ఉప వైద్యఆరోగ్యాదికారి డా. పుల్ల రావు, వైద్యాధికారులు వర్చువల్ గా పాల్గొనగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ బాష, డిఎంఓ తులసి, డిఆర్డిఎ పిడి వి. మురళి, ఐసిడిఎస్ సిడిపిఓ ఝాన్సి, వివిధ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వై.ఎస్. జయమ్మ మెమోరియల్ ట్రస్ట్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సంస్థల ప్రతినిధులు తదితరులు భౌతికంగా పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా రహదారి వినియోగదారులకు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం



**స్టాఫ్ రిపోర్టర్/పాడేరు/గూడెం కొత్త వీధి, పెన్ పవర్ జూలై 18**
అల్లూరి సీతారామరాజు జిల్లా డిటిఓ కార్యాలయంలో రహదారి భద్రత అవగాహన వంటి కార్యక్రమాలపై వినియోగదారులకు అవగాహన కార్యక్రమాన్ని అల్లూరి జిల్లా డిటిఓ అధికారులు నిర్వహించారు ప్రస్తుతం వైఎస్ఆర్ జిల్లాలో 2023 -24 డేటా ప్రమాద వృద్ధి రేటు 43.75% పెరుగుదల మరియు మరణాల రేటు 70% పెరుగుదలగా నమోదు అయిందని జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ మరియు డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సూచనల ప్రకారం జిల్లాలో నిత్యం రోడ్లు భద్రతపై అవగాహన కార్యక్రమాలు జరుపుతున్నా మన్నారు. ఈ కార్యక్రమం కింద భద్రత వినియోగదారులకు రోడ్డు ప్రమాదాల నివారించడం మరియు తగ్గించడం డ్రైవింగ్ చేసేటప్పుడు రోడ్డు భద్రతలో మరణాల రేటును తగ్గించడం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు తప్పనిసరిగా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ యొక్క ప్రాముఖ్యత రోడ్డు ప్రమాదాల బాధితుల్లో ప్రాథమిక ప్రధమ చికిత్స చికిత్సలను వివరించి మరియు పాల్గొన్న వారందరికీ రోడ్డు ప్రమాదంలో గోల్డెన్ ఆవరణ వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ కోడి వాసు పరిపాలన అధికారి జి శ్యామ్ ప్రభు జిల్లా రవాణా అధికారి ప్రసాద్ పాల్గొన్నారు.

## టిడిపి మాజీ ఎమ్మెల్యే ఎం వివి సత్యనారాయణ సేవలు చిరస్మరణీయం

### ఘనంగా సత్యనారాయణ 17వ వర్ధంతి



**చింతపల్లి జులై 17 పెన్ పవర్**
తెదేపా నాయకుడు, చింతపల్లి మాజీ శాసనసభ్యులు దివంగత మొట్టడం వీర వెంకట సత్యనారాయణ 17వ వర్ధంతిని చింతపల్లిలో తెదేపా నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కిముడు లక్ష్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దివంగత ఎన్ సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ఎం వివి సేవలను కొనియాడారు. రెండు పర్యాయాలు చింతపల్లి శాసనసభ్యులుగా ఆయన నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని గుర్తు చేసుకున్నారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు వైద్యాధికారి సాయి కృష్ణతో కలిసి రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు బేరా సత్యనారాయణ, సీనియర్ నాయకులు పెదిరెడ్ల బేతాళుడు, ఏనుగుల సత్యనారాయణ, పొత్తూరు రామ్మూర్తి, వెన్నలింగేశ్వర రావు, హరిబాబు, కిముడు లక్ష్మయ్య, ఈశ్వరరావు, వెంకటరమణ, శ్యాంసుందర్, రామారావు, సన్యాసి రాజు, అప్పారావు, అధిక సంఖ్యలో ఆ పార్టీ కార్యకర్తలు, సత్యనారాయణ అభిమానులు పాల్గొన్నారు.

## టొంగికోట నేలమట్టమైన పాఠశాల భవనాని పరిశీలించిన మండల విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి

### విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం - వివరాలు సేకరణ

### నూతన పాఠశాల భవనం మంజూరుకు జిల్లా విద్యాశాఖ అధికారికి ప్రతిపాదన

### మండల విద్యాశాఖాధికారి - కె కృష్ణమూర్తి





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 18**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో టొంగికోట గ్రామ మండల పరిషత్ పాఠశాల భవనం పై భారీ వృక్షం కూలి భవనం నేలమట్టమైన విషయం తెలిసిందే. ముంచంగిపుట్టు మండల విద్యాశాఖ అధికారి కె కృష్ణమూర్తి గురువారం టొంగికోట గ్రామంలో పర్యటించి భవనం నేలమటమైన తీరును పరిశీలించారు. విద్యార్థులతో, వారితల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి జరిగిన ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల వృక్షం కూలి పాఠశాల భవనం నేలమట్టం అయ్యాయని, నూతన పాఠశాల భవనం నిర్మాణం కొరకు గ్రామస్తులు తన దృష్టికి తీసుకొచ్చారనీ, పాఠశాల భవనం మంజూరుకై వినతి పత్రం గ్రామస్తులు అందించినట్లు పేర్కొన్నారు.నూతన భవనము మంజూరు నిమిత్తము జిల్లా విద్యాశాఖ అధికారి వారికి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని గ్రామస్తులకు విద్యాశాఖ అధికారి వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనబసింగి సర్పంచ్ వి లక్ష్మణ్, సిఆర్ పి.అనిల్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయుడు సీసా రామకృష్ణ, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చింతావానిపాలెంలో ముమ్మరంగా మలేరియా స్ప్రేయింగ్



**కొయ్యూరు,పెన్ పవర్ జులై 18**
వాతావరణంలో మార్పులు,అధిక వర్షాలు నేపథ్యంలో వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏజెన్సీ లో దోమల నివారణ కై ముమ్మరంగా మలేరియా స్ప్రెయింగ్ పిచికారీ నిర్వహిస్తున్నారు.ఈ మేరకు కొయ్యూరు( మండలం) పంచాయతీ శివారు చింతావానిపాలెం లో గురువారం కమ్యూనిటీ హెల్త్ ఆఫిసర్ ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామం లో ఇంటింటికి వెళ్లి దోమల నివారణ కై మలేరియా స్ప్రెయింగ్ జరుపుతున్నారు. అనంతరం గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ప్రధానంగా సీజనల్ గా ప్రభలే మలేరియా, డేయోరియా, డేంగ్యూ, జ్వరాలు పై అప్రమత్తంగా ఉండాలని, సి ఈ ఓ ప్రశాంత్ కుమార్ సూచించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి జ్వరాల పై రక్త పరీక్షలు చేసిమాస్ సర్వేలెన్స్ పక్కగా సర్వే జరుగుపుతున్నట్టు తెలిపారు.దోమల నివారణ కై పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.వారం రోజుల పాటు అన్ని గ్రామాల్లో జ్వరాలు పట్ల ముందు జాగ్రత్త చర్యగా జ్వరాలు పై సర్వే నిర్వహించనున్నట్టు సి హెచ్ ఓ తెలిపారు. ఈ కార్యక్రమం లో సి హెచ్ ఓ హెచ్ వి భూలోక,, ఏఎన్ఎం చెల్లమ్మ హెల్త్ అసిస్టెంట్ అప్పారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ నమోదు అభివృద్ధికి చిహ్నం



**గాజువాక :పెన్ పవర్, జూలై 18**
జనసేన సభ్యత్వం కొరకు నమోదు చేయించుకోవాలి అని శ్రీనాథ్ వేణు కోరారు. కొత్తగా క్రియాశీలక సభ్యత్వం పొందడానికి జూలై 18 తేదీ నుండి ప్రారంభిస్తున్నామని, నాయకులు, జన సైనికులు, వీర మహిళలు, ప్రజలు అందరు జనసేన కుటుంబానికి అత్యవసర పరిస్థితుల్లో తోడుగా వుండేందుకు తప్పని సరిగా సభ్యత్వ నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కష్టకాలంలో కుటుంబానికి ఆర్థికపరమైన భద్రమైన భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టామని, పారిశ్రామిక ప్రాంత నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేసే ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే ఎం వి వి సత్యనారాయణ వర్ధంతి కార్యక్రమం!



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ జూలై 18**
గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముక్కలి రమేష్ అధ్యక్షతన దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే మొట్టడం వీర వెంకట సత్యనారాయణ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ముక్కలి రమేష్ మాట్లాడుతూ ఎం. వి. వి. సత్యనారాయణ హయాంలో చింతపల్లి నియోజకవర్గం గా ఉండేదాని, ఈ నియోజకవర్గం అభివృద్ధికి చాలా కృషి చేశారని, ఇలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా భాధాకరమని అన్నారు.వారు పార్టీకి, ప్రజలకు చేసిన సేవాలు మరువలేనివాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుయువత అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి గంటా నళిని కృష్ణ, మాజీ సర్పంచ్ పసుపులేటి రామకృష్ణ, వార్డు నెంబర్ తగ్గి శారద, మండల సీనియర్ నాయకులు జుర్రా గంగరాజు, ముక్కలి వాసుదేవరావు, జుర్రా వెంకటలక్ష్మి, బోయిన రామరావు, బూత్ కన్వీనర్లు కొండేముల గోవింద్, లువ్వాబు మత్స్యరాజు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సర్వే వేగవంతం చేయండి

### ఎంపీడీవో ఉమామహేశ్వరరావు





**గూడెం కొత్తవీధి, పెన్ పవర్ జూలై 18**
అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని ఆధార్ సర్వే వేగవంతంగా చేయాలని గూడెం కొత్తవీధి మండల అభివృద్ధి అధికారి ఉమామహేశ్వరరావు కోరారు. గూడెం కొత్త వీధి మండల అభివృద్ధి కార్యాలయం వద్ద మండలంలోని పంచాయతీ కార్యదర్శులు,వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్న కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండలంలోని ఈనెల 23 నుండి 27 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపు లను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ ఆధార్ క్యాంప్ల ద్వారా ఆధార్ సర్వే ప్యూరిఫికేషన్ ఐఎస్ఎల్ హౌసింగ్ వంటి కార్యక్రమాలు పరిశీలించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోను ఏర్పాటు చేస్తున్న ఈ ఆధార్ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అలాగే ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పంచాయతీలలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సెగ్గే సూరిబాబు అన్ని పంచాయతీల సెక్రటరీలు డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ రంపచోడవరం మండల అధ్యక్షునిగా డాక్టర్ జి సీమోను



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జులై 18**
అల్లూరి సీతారామరాజు జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ రంపచోడవరం మండల నూతన కార్యవర్గం అనుకోవటం జరిగింది. జిల్లా సెక్రెటరీ బిషప్ డాక్టర్ చంద్రపాల్ ఇర్లపాటి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. రంపచోడవరం మండల పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా బిషప్,డాక్టర్ గడుతూరి సీమోను( చంటిబాబు )ను అనుకున్నారు. సెక్రటరీగా వి మనోజ్, కోశాధికారిగా పాస్టర్ ఆశీర్వాదమును ఎన్నుకున్నారు. అదేవిధంగా గాస్పెల్ అధ్యక్షునిగా పాస్టర్ జాన్సన్, ఆయనకు సహకారిగా పాస్టర్ బిందెల వెంకన్న బాబును ఎన్నుకోవడం జరిగింది. గురువారం బూలగొండలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రంపచోడవరం అధ్యక్షునిగా ఎన్నిక కాబడ్డ గడుతూరి స్వస్థలం జీకే వీధి మండలం జీకే వీధి మండలం నుండి ఆయన పరిచర్య చేస్తూ అనేక ప్రాంతాల్లో పర్యటించడం మొదలు పెట్టారు. ఆయనను రంపచోడవరం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నిక చేయటంతో పలువురు ఆయనను అభినందిస్తున్నారు. జిల్లా సెక్రెటరీ బిషప్ డాక్టర్ చంద్రపాల్ ఇర్లపాటి మాట్లాడుతూ క్రైస్తవ సమాజం ప్రయోజనాల కొరకు, క్రైస్తవుల హక్కు కోసం కృషి చేస్తామని తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com

## పొదిలిలో కుష్టు నివారణ సర్వే కార్యక్రమం



పొదిలి, పెన్ పవర్ జూలై 18

పొదిలిలో గురువారం నాడు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కుష్టు నివారణ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు పొదిలి ప్రభుత్వ వైద్యులు శరత్ చంద్ర నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు పొదిలి పట్టణంలోని ఒకటవ సచివాలయం పరిధిలోగల తూర్పు పాలెం లో ప్రభుత్వ వైద్యులు శరత్ చంద్ర, వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు అలాగే కుష్టు వ్యాధిగ్రస్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాల గురించి వివరించారు కుష్టు నివారణ సర్వే కార్యక్రమాన్ని వచ్చే నెల రెండో తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ వైద్యులు శరత్ చంద్ర తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్ చంద్ర తో పాటు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో నాలుగవ రోజుకు చేరుకున్న ఆర్టీసీ కార్మికుల రిలే నిరాహార దీక్షలు



పొదిలి, పెన్ పవర్ జూలై 18

పొదిలి ఆర్టీసీ డిపోలో యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక కక్ష సాధింపు చర్యలకు నిరసనగా ఎంప్లాయిస్ యూనియన్ చేపట్టిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమం గురువారం నాటికి నాలుగ వ రోజుకు చేరుకుంది 4వ రోజు డిపోకు చెందిన ఎస్కే చాంద్ భాష, ఎం చిన్నయ్య అనే ఇరువురు కార్మికులు నిరాహార దీక్షలో కూర్చున్నారు ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎస్.కె ఖాదర్ భాష, షేక్ జిలాని, ఓబులేసు, వెంకట్రావు, కొండయ్య తదితరులు మాట్లాడుతూ ఇప్పటికైనా ఆర్టీసీ యాజమాన్యం కార్మికుల సమస్యల్ని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు అలాగే డ్రైవర్లపై పక్షపాత వైఖరి అవలంబిస్తున్న డిస్పాచ్ మెకానిక్ కృష్ణ పై చర్యలు తీసుకోవాలని, అతన్ని వెంటనే బదిలీ చేయాలని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కోరారు అలాగే తనకు అనుకూలమైన కార్మికులకు అక్రమంగా మాస్టర్లు ఇస్తూ, సమస్త కు ఆర్థికంగా నష్టపరుస్తున్న ట్రాఫిక్ విభాగపు సూపరిండెంట్ ను బదిలీ చేయాలని, డిపో అధికారులు కార్మికులపై కక్ష సాధింపు చర్యలను విడనాడాలని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కోరారు.

## మొక్కలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసిన పరిటాల సురేష్

### ముఖ్యఅతిథిగా పాల్గొన కడియాల లలిత్ సాగర్



దర్శి,పెన్ పవర్ జులై 18

దర్శి మండలము,తూర్పు వీరయ పాలెం స్కూల్లో టీడీపీ ప్రకాశం మాజీ లీగల్ సెల్ అధ్యక్షుడు పరిటాల సురేష్ వేర్పాటు చేసిన మొక్కలను,కడియాల లలిత్ సాగర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లలిత్ సాగర్ మాట్లాడుతు పచ్చదనం పరిశుభ్రత పరిరక్షణ కోసం మనమందరం పాటు పడాలి అని చూసించారు. అటవీ శాతం పెంచాలి అని అన్నారు. అడవులు వలన ప్రకృతి సమతుల్యత వస్తుంది అని, అందుకని ప్రతి ఒక్కరు కూడా మొక్కలు పెంచి పర్యావరణ పరిరక్షణ కోసం పని చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు మండా ది మల్లికార్జున,ఉలవ వెంకటరావు, ముప్పరాజు వెంకటేశ్వర్లు, స్కూల్ ఉపాధ్యాలు మహిళలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం, త్రాగునీటి పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి

### పొదిలి ఎంపీడీవో గౌసియా బేగం

పొదిలి, పెన్‌పవర్ జూలై 18

గ్రామాల్లో పారిశుద్ధ్యం, త్రాగునీటిపట్ల పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని పొదిలి మండల అభివృద్ధి అధికారి షేక్ గౌసియా బేగం ఆదేశించారు గురువారం సాయంత్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గౌసియా బేగం మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో గౌస్యాబేగం మాట్లాడుతూ ప్రస్తుతము సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, డయేరియా లాంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పంచాయతీ కార్యదర్శులు ఆయా వ్యాధుల పట్ల ప్రజలకు సరైన అవగాహన కలిగించాలని కోరారు అలాగే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిందిగా ఆమె పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు పంచాయతీ కార్యదర్శులు తమ విధుల నిర్వహణ పట్ల ఎటువంటి అలసత్వం వహించిన ఊరుకునేదే లేదని ఎంపీడీవో గౌసియా బేగం హెచ్చరించారు అలాగే మండలంలో ఈనెల 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఆధార్ ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నామని ఆధార్ కార్డు లేని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకునేలా కార్యదర్శులు చూడాలని ఎంపీడీవో గౌసియా బేగం సూచించారు ఈ సమావేశంలో ఈఓఆర్డితోపాటు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# చైతన్య ర్యాలీ 1కె వాక్

## హెల్మెట్ వినియోగం దాని ఆవశ్యకత, ప్రయోజ నాలపై అవగాహన ర్యాలీ









విశాఖ సిటీ, పెన్ పవర్ ,జూలై 18

హెల్మెట్ వినియోగం దాని ఆవశ్యకత, ప్రయోజ నాలపై అవగాహన కల్పిస్తూ గురువారం ఉదయం బీచ్ రోడ్డులోని కాళీమాత టెంపుల్ నుంచి పోలీస్ మెస్ వరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన 1కె వాక్ (చైతన్య ర్యాలీ) ఉత్సాహంగా సాగింది. కొంతమంది పోలీస్ సిబ్బంది,ఇతర విభాగాల సిబ్బంది హెల్మెట్లు ధరించి ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి అం దరిలో స్ఫూర్తి నింపారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జిల్లా కోర్టు ప్రధాన న్యాయ మూర్తి ఆలపాటి గిరిధర్, పోలీస్ కమిషనర్ ఎస్. బాగ్చీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.వి. శేషమ్మ, ఇతర న్యాయమూ ర్తులు, జాయింట్ పోలీస్ కమిషనర్ ఫక్కీరప్ప, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బెవర సత్యనా రాయణ,న్యాయ వాదులు వివిధ శాఖల అధికారులు, కోర్టు అధికారులు, సిబ్బంది, నగర పౌరు లు కార్యక్రమంలో భాగ స్వామ్యమయ్యారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఎంవివి 17వ వర్ధంతి



కొయ్యూరు,పెన్ పవర్ జులై 18

తెలుగుదేశం పార్టీ లో రెండు దఫాల పాటు ఎమ్మెల్యే గా పనిచేసి శాశ్విత నిర్మాణాలు, రోడ్లు అభివృద్ధికి కృషి చేసి ఉమ్మడి ఏజెన్సీ లోనే ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న దివంగత చింతపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎంవివి సత్యనారాయణ 17 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం కుటుంబ సభ్యులు, మరియు టీడీపీ నాయకులు మాజీ జిసిసి చైర్మన్ మరియు రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎంవివి ప్రసాద్, పాడేరు నియోజకవర్గం టిఎన్టియూసి కార్యదర్శి అనిశెట్టి చిరంజీవి తదితరుల ఆధ్వర్యంలో కొయ్యూరు లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎంవివి సత్యనారాయణ ఆశయ సాధనకై ప్రతి కార్యకర్త, నాయకులు భవిష్యత్ లో మరింత పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తనయుడు ఎంవివి ప్రసాద్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు స్థానిక సర్పంచ్ మాకాడ బాలరాజు, మాజీ ఎంపీటీసీ శివరామరాజు, కాకూరి చంద్రరావు, పాంగి రాజు, మేడి బోయిన చిన్న, ఎస్కెఖాన్, సర్పంచ్ వెంకటలక్ష్మి, వీరయ్యదొర, నాగేశ్వరావు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బెంగళూరు ఎంపీ పి.సి మోహన్‌తో భేటి అయిన ఎంపీటీసీ ఆకుపాటి



పెన్ పవర్ పామూరు జూలై 18

బెంగళూరు సెంట్రల్ ఎంపీ పి.సి మోహన్ వరుసగా నాలుగోవ సారి ఎంపీ గా ఏన్నికైన్నందున వారిని మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసి శాలువ పూలమాలతో సత్కరించిన టీడీపీ యువ నాయకులు పాముర పట్టణ రెండో ప్రదేశిక ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్. ఎంపీ పి.సి మోహన్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో కాపు బలిజ నేతలతో ఉన్న పరిచయాలు గురించి చెప్పుకొచ్చారు కావున బలిజ అభ్యున్నతకు తనదైన శైలిలో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి వెంట సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రకాశం జిల్లా చైర్మన్ గాడి మహేంద్ర ,జెఏసి కన్వీనర్ ధన శేఖర్ , పెంచికల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సేవా నట సామ్రాట్ భూషణ్ పురస్కారం అందుకున్న డాక్టర్ మద్దాలి మాధవరావు..

స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జూలై,18

లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా మరియు ఎల్.సి.ఎస్.ఫౌండేషన్ సంయుక్తంగా శ్రీశైలం దేవస్థానంలోని కళావేదిక ప్రాంగణంలో జాతీయ కూచిపూడి నాట్య సమ్మేళనం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీ అభయ సేవ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాలి మాధవరావుకు "అంతర్జాతీయ సేవా నట సామ్రాట్ భూషణ్" పురస్కారం ను దేవాలయ కార్యనిర్వాహకధికారి పెద్దిరాజు మరియు దేవాలయ కార్యనిర్వహణ సిబ్బంది చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా ఎన్.హెచ్.ఆర్.ఓ. వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచందర్ ఎన్.హెచ్.ఆర్.ఓ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.శేఖర్ అలానే ఇమ్మడిశెట్టి హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్సిఎస్ ఫౌండేషన్ హైదరాబాద్ వారు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా చీమకుర్తికు చెందిన డాక్టర్ మద్దాలి మాధవరావు ఇప్పటివరకు 4000 సేవా కార్యక్రమాలతో పాటు, 600 పురస్కారాలు తో పాటు రజక పత్రాలు 30, 25 స్వర్ణ కంకణాలు 25 నంది పురస్కారాలు, ఆరు గౌరవ డాక్టరేట్స్ అందుకోవటం తో పాటు 25 బిరుదులు, లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డ్స్ 45 అందుకోవడం గొప్ప విషయమని,కేవలం మాధవరావుకే సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా సెక్రెటరీ బుచ్చేశ్వరావు మాట్లాడుతూ మద్దాలి మాధవరావుకు కష్టాలేమి కొత్తవి కాదని, నిండు మనసుతో సాయం చేయటంలో తనకంటూ ప్రత్యేకమైన శైలి ఏర్పాటు చేసుకున్నారని, ఆకలి వేసిన ప్రతి వాడి కడుపున నింపే నింపడమే ఆయన లక్ష్యమని అలానే ఎందరికో స్ఫూర్తిదాతవుగా నిలిచారని డాక్టర్ మద్ధాలి మాధవరావు ను ప్రశంసించారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదరించి వారికి కావలసిన నిత్యవసరం సరుకులతో పాటు అనేకమంది విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేపట్టి దివ్యాంగులకు వీల్ చైర్లను అందజేశారు. అలానే చీమకుర్తి



పట్టణంలో ఘంటసాల విగ్రహం ఏర్పాటు చేశారని ఇప్పుడు గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహం ను త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాలు చేయటం ఆషామాషీ విషయం కాదని తెలిపారు. అలానే డాక్టర్ మద్ధళి చేస్తున్న సేవలను గుర్తించి జాతీయం కూచిపూడి నాట్య సమ్మేళనం లో అంతర్జాతీయ సేవ నట సామ్రాట్ భూషణ్ పురస్కారము ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. అనంతరం ఆయనను సత్కరించి మేమెంటో, సర్టిఫికెట్, అందజేసి గౌరవ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త డాక్టర్ కొలకలూరి రవిబాబు, కళా విభూషణ్ సామ్రాట్, సినిగేయ రచయిత డాక్టర్ మధుర శ్రీ, షేక్ నాసిర్ అహ్మద్ తో పాటు మద్దాలకి పలు స్వచ్ఛంద సంస్థలు,జిల్లాలోని కళాకారులు,అభిమానులు పలువురు బ్రాహ్మణ సంఘం నాయకులు అభినందనలు తెలియజేశారు.

## హెల్మెట్ ధారణతో ప్రయాణం అన్ని విధాల శ్రేయస్కరం

### పొదిలి జూనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష స్పష్టం

పొదిలి, పెన్ పవర్ జూలై 18

హెల్మెట్ ధరించి వాహన ప్రయాణం చేయడం అన్ని విధాల ఎంతో శ్రేయస్కరమని పొదిలి జూనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష స్పష్టం చేశారు గురువారం నాడు ప్రకాశం జిల్లా న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై పొదిలి పట్టణంలో అవగాహన ర్యాలీ జరిగింది ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష మాట్లాడుతూ హెల్మెట్ ధరించి వాహన ప్రయాణం చేయడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు వాహన ప్రయాణం చేసేటప్పుడు సెల్ ఫోన్ తో మాట్లాడడం, ఇయర్ ఫోన్స్ వినియోగించడం లాంటి వాటిని పాల్పడకూడదని ఆమె తెలిపారు వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానానికి చేరాలన్నా తలంపుతో ప్రయాణం చేయాలని, ప్రయాణ సమయంలో అవసరమైన జాగ్రత్తలను తీసుకుంటే ప్రమాదాలు నివారించవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు అధిక స్పీడు, నిర్లక్ష్యంగా వాహనాలను నడపడం ప్రమాదాలకు మూల కారణమని న్యాయమూర్తి ప్రత్యూష చెప్పారు ఈ కార్యక్రమంలో పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మల్లికార్జున రావు, పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ జి కోటయ్య, బార్ అసోసియేషన్ నాయకులు ఎం.వి రమణ కిషోర్, షేక్ షబ్బీర్, ఎస్ ఎం భాష తోపాటు పలువురు న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

